# యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)

1-9-52/E/3, రాంనగర్, హైదరాబాద్ - 500 020. (T.S.) INDIA. Ph.: 040-27624030, 27624031

# దెబోరా స్వరం

సంపుటి : 9 సంచిక : 2 | మార్చి - ఏప్రిల్ 2016 | విడి ప్రతి వెల రూ. 5/-


## యేసు పునరుత్థానము



జాయ్ చెరియన్

సంపాదకురాలి కలము నుండి...

'దెబోరాస్వరం' పాఠకులకందరికి క్రీస్తు నామములో ఈస్టరు శుభములు.

పునరుత్థానము పొంది దేవునిలో నిరంతరము జీవించుట ఏ మానవునికైన ఎంతో సంతోషము. కాని ఈ పునరుత్థానము దయచేయువాడు యేసే. మరియు యేసునందలి విశ్వాసములో కొనసాగి నప్పుడే ఈ పునరుత్థానము పొందుతాము (యోహాను 11:25-26). యేసు దేవుని కుమారుడు మరియు దేవునితో సమానుడు కనుక తండ్రియైన దేవుడు ఏలాగు మృతులను లేపునో అలాగే కుమారుడును బ్రతికించును (యోహాను 5:21-29). దేవుడు తానే యేసుక్రీస్తును మృతులలోనుండి లేపి యేసునకు సర్వాధికారము ఇచ్చియున్నాడు (ఎఫెసీ 1:20-23). ఈ యేసుక్రీస్తు సర్వసృష్టికి ఆదిసంభూతుడు (కొలస్సీ 1:15-18). ఈ యేసు మన అపరాధముల నిమిత్తము సిలువ వేయబడి మరణించెను. కాని తాను పునరుత్థానము పొంది ఆయనే మనలను నీతిమంతులుగా తీర్చుచున్నాడు (రోమా 4:25).

### మొదటగా మనము ఆత్మీయ పునరుత్థానము పొందాలి

ఈ లోకములో మనము ఇంకను జీవించుచుండగానే ఆయన మనకు మొదటగా ఆత్మీయ పునరుత్థానము దయచేయుచున్నాడు. ఒక సమయము మనము మన అపరాధములచేతను పాపములచేతను చచ్చినవారమై ఉండగా దేవుడు మనలను క్రీస్తుతోకూడ తన మహా ప్రేమనుబట్టి బ్రతికించుచున్నాడనియు ఈ ఆత్మీయ పునరుత్థానము కృపద్వారా ఉన్న రక్షణ అనియు పౌలు వ్రాయుచున్నాడు (ఎఫెసీ 2:1-5, 1 యోహాను 1:9). చదువరీ! ఒకవేళ నీ జీవితము యేసులో లేనియెడల మారుమనస్సు పొంది యేసులో జీవించి మొదటగా నీవు ఈ ఆత్మీయ పునరుత్థానము అనుభవించాలి.

### దేవుడు మనకు శరీర పునరుత్థానము దయచేస్తాడు

రెండవ పునరుత్థానము శరీర పునరుత్థానము. ఆదాము వంశములో జన్మించినవారంతా పాపఫలితముగా శరీర మరణము పొందుదురు. కాని పరిశుద్ధాత్మద్వారా జన్మించిన యేసుక్రీస్తు ఏ పాపము లేకయే మానవుల పాపములకై సిలువలో ప్రాయశ్చిత్తము చేసి మరణించాడు. తన శరీరము సమాధిలో ఉంచబడెను. కాని 3 దినముల తర్వాత అదే శరీరము మహిమశరీరముగా పునరుత్థానము పొందెను. యేసుక్రీస్తులో జీవించి మరణించువారుకూడ ఆత్మద్వారా యేసుక్రీస్తు రాకడలో పునరుత్థానము పొంది మహిమ శరీరములు పొందుతారు (1 కొరింథీ 15:20-23, 1 థెస్స 4:13-17, హెబ్రీ 9:28). నేడు మనము రక్తమాంసములతో కూడిన క్షయమైన శరీరము కలిగి ఉన్నాము కాని నాడు యేసుక్రీస్తు పొందినట్లుగానే అక్షయమైన శరీరము మనము పొందుతాము (1 కొరింథీ. 15:50-54). ఈ పునరుత్థానమునకు శ్రేష్ఠమైన పునరుత్థానము అనియు (హెబ్రీ 11:35) లేదా జీవ పునరుత్థానము అనియు (యోహాను 5:25-29) లేఖనములో వ్రాయబడింది.

### శరీర పునరుత్థానము పొందుతానని యోబు నిరీక్షించాడు

యోబు తన ఆస్తిని, తన కుమారులను, కుమార్తెలను మరియు తన శరీర ఆరోగ్యము పోగొట్టుకున్నాడు. ఈ కీడంతటికి మూలకారణము సాతానుడే (యోబు 1:9-12, 2,4-7). అయినను అతడు గొప్ప విశ్వాసము కలిగి తాను ఒక దినము శరీర పునరుత్థానము పొంది దేవుని చూచెదనని నమ్మియున్నాడు (యోబు 19:23-27). శ్రమలలో బాధలలో యోబువలె గొప్ప విశ్వాసము కలిగి ఉన్నావా? లేదా ప్రార్థించి అట్టి గొప్ప విశ్వాసము పొందాలి.

### పునరుత్థానము లేదని చెప్పే సద్దూకయ్యలకు అపజయము

నాడు సద్దూకయ్యులు పునరుత్థానము లేదనియు, దేవదూతలు లేరనియు, ఆత్మలేదనియు చెప్పేవారు (అపొ.కా. 28-8, మత్తయి 22:23, మార్కు 12:18, లూకా 20:27). కాని అపొస్తలులు యేసు పొందిన పునరుత్థానము మరియు యేసును విశ్వసించేవారు పొందనైయున్న పునరుత్థానమును ధైర్యముగా ప్రకటించిరి. సద్దూకయ్యులు వారికి ఎన్ని ఆటంకములు కలుగజేసినను వారు పునరుత్థాన సత్యమును అణుపలేకపోయిరి (అపొ.కా. 4:1-4). ఇందుకే దేవుని గూర్చిన విశ్వాసము లేదా జ్ఞానము నీకు లేనియెడల నీవు దేవుని ప్రార్థించి గొప్ప విశ్వాసము గొప్ప జ్ఞానము పొందాలి. యేసు పునరుత్థానము పొందియున్నాడు. ఈ యేసుక్రీస్తు పునరుత్థానము మనకు ఏమేమి మేలులు చేయగలదో కొన్నింటిని నేర్చుకుందాము.

"ఇది.. పాపక్షమాపణ నిమిత్తము అనేకులకొరకు చిందింపబడుచున్న నిబంధన రక్తము." - మత్తయి 26:28

## యేసు పునరుత్థానము కలవరములను కొట్టివేయును

స్త్రీలు ఆదివారమున పెందలకడనే లేచి సుగంధద్రవ్యములు పూయవలెనని బయలుదేరిరి. కాని ఆ సమాధి ద్వారమునుండి ఆ పెద్దరాయి ఎవడు పొర్లించునని కలవరముతో ఉండిరి (మార్కు 16:1-3). కాని ప్రభువు దూత పరలోకమునునుండి దిగివచ్చి ఆ రాయిని పొర్లించి దానిమీద కూర్చుండెను (మత్తయి 28:2). నీవును యేసునను ప్రేమించుచున్నట్లయితే జీవితమునకు అడ్డుగా ఉన్న బండలను దేవుడు తొలగిస్తాడు.

## యేసు పునరుత్థానము రోమా ప్రభుత్వమునకు అపజయము కలిగించినది

ప్రధానయాజకులు మరియు పరిసయ్యులు చెప్పిన సలహా మేరకు యేసు సమాధిని భద్రము చేయుటకు పిలాతు సైనికులను నియమించాడు. వారు సమాధి ద్వారము నొద్ద నున్న ఆ పెద్ద రాయికి రోమా ప్రభుత్వముయొక్క ముద్ర వేశారు (మత్తయి 27:62-66). కాని ప్రభువు దూత ఆ రాయిని దొర్లించి దానిమీద కూర్చుండెను (మత్తయి 28:2). నీవును యేసును ప్రేమించు వ్యక్తి అయిన యెడల సత్యమునకు విరోధముగా అధికారులు లేక ఎవడైన చేయు మోసపూరితమైన ఆలోచనలను దేవుడు వ్యర్థము చేస్తాడు. సమాధియొద్దకు రానై ఉన్న భక్తిగల స్త్రీలకు సైనికులు ఏమియు చేయక తామే వణికి చచ్చినవారివలె ఉండిరి (మత్తయి 28:4). నిన్ను కూడా నీ ప్రయాణములో కాపాడుటకు దేవుడు తన దూతలకు ఆజ్ఞాపించును (కీర్తనలు 91:11).

## దు:ఖములో ఉన్నవారికి యేసు పునరుత్థానము ఆదరణ కలిగించును

మొదట స్త్రీలు దూత సందేశము విని సమాధియొద్దనుండి పారిపోయిరి (మార్కు 16:5-8). కాని వీరిలో ఒకరైన మగ్దలేనే మరియ, ఖాళీ సమాధి సందేశము పేతురు యోహానులకు తెలిపి ఆమె తిరిగి వచ్చి సమాధియొద్ద ఏడ్చుచుండెను (యోహాను 20:1-11). యేసు అమ్మా, ఎందుకు ఏడ్చుచున్నావు అని తన మొదటి ప్రత్యక్షత మగ్దలేనే మరియకు దయచేశాడు (యోహాను 20:15-16). నీవును యేసును మిక్కుటముగా ప్రేమించుచున్నయెడల ఆయన నీ హృదయవాంఛలను నెరవేర్చి నిన్ను తృప్తిపరుస్తాడు (మార్కు 16:9). మగ్దలేనే మరియలో 7 దయ్యములు ఉండెవి. ఎవరును ఆమెకు సహాయము చేయని స్థితిలో యేసు ఆమెను స్వస్థపరచాడు. తదుపరి ఆమె తన జీవితములో యేసును మిక్కుటముగా ప్రేమించింది. నీవును దేవుడు నీకు చేసిన మేళ్లను జ్ఞాపకము చేసికొని ఆయనను మిక్కుటముగా ప్రేమించాలి.

## యేసు పునరుత్థానము శత్రువులకు తెలియకుండానే గొప్ప కార్యములను జరిగించును

యేసు భౌతిక పునరుత్థానము కాకుండా మహిమ పునరుత్థానము పొందియున్నందున సమాధి ద్వారమునకు పెద్ద బండ అడ్డముగా యుండగానే కావలి వారికి తెలియకుండనే ఆయన సమాధి బయటకు వచ్చాడు. మహిమ పునరుత్థానము పొందిన యేసునకు ఆనాటి బండకాదు ఈనాటి ఏ లౌకిక శక్తియు అడ్డుబండగా ఉండజాలదు. దేవుడు తన దూతను పంపినాడు యేసును ప్రేమించిన స్త్రీలకు, శిష్యులకు మరియు నాటి, నేటి ప్రపంచమునకు ఆయన లేచి యున్నాడనియు ఆయన ఆ సమాధిలో లేడని కనుపరుచుటకే ఆ అడ్డు బండను ఆ తరువాత తొలగించాడు (మత్తయి 28:1-2, మార్కు 16:6,7). నీవును ఆయనను ప్రేమించినయెడల నీకొరకు ఆయన గొప్ప కార్యములను చేసి నీ శత్రువులను పారద్రోలుతాడు.

## భయముతో ఉన్నవారికి యేసు పునరుత్థానము సమాధానము దయచేయును

శిష్యులు యూదులకు భయపడి తాము కూడియున్న ఇంటి తలుపులు మూసికొని ఉన్నను వారికి ప్రత్యక్షమై రెండు పర్యాయములు సమాధానము ప్రకటించాడు (యోహాను 29:19-20). మరియు ఆ శిష్యులపై ఆయన ఊది పరిశుద్ధాత్మను దయచేసి ప్రజల పాపమును క్షమించు అధికారము వారికి ఇచ్చాడు (యోహాను 20:21-23). నీవును యేసును ప్రేమించినయెడల ఆయన నీకు సమాధానము దయచేసి నిన్ను దృఢపరుస్తాడు (యోహాను 14:27, 16:33).

## యేసు పునరుత్థానము తన్ను ప్రేమించువారిని బలపరచును

పేతురు తాను యేసుతో ఉండలేదని, తాను యేసును ఎరుగనని ముమ్మారు బొంకియున్నాడు (మత్తయి 26:70,72,74). కాని యేసు పేతురు తన్ను వెంబడించువాడైనందున ఆయన బలహీనత ముందుగానే ఎరిగి అతనికొరకు ప్రార్థించాడు (లూకా 22:31-34). పునరుత్థానము పొందిన తరువాత యేసు పేతురునకు తన ప్రత్యేక ప్రత్యక్షతనుకూడ దయచేసి పేతురు యేసును ప్రేమించుచున్నాడని ముమ్మారు ఒప్పింపచేశాడు. మరియు యేసు తన గొఱ్ఱెపిల్లలను, గొఱ్ఱెలను మేపుమనియు, కాయుమనియు ఆదేశము ఇచ్చాడు. (యోహాను 21:15-18). తరువాత పేతురు గొప్ప అపొస్తలుడుగా మార్చబడ్డాడు. నీవు యేసును ప్రేమించినయెడల ఆయన నీ బలహీనతలను సరిచేసి తన సేవలో వాడుకుంటాడు.

## పునరుత్థానము పొందిన యేసు అపజయములో జయము కలుగజేస్తాడు

యేసు పునరుత్థానము పొంది యున్నప్పటికిని ఏడుగురు శిష్యులు తిరిగి చేపలు పట్టుటకు బయలుదేరిరి (యోహాను 21:11-13). కాని వారు ఆ రాత్రి ఏమియు పట్టలేదు. పునరుత్థానుడైన యేసు వారికి ప్రత్యక్షమై కుడివైపున వల వేయుమని చెప్పెను. వారు యేసు మాటలకు లోబడినప్పుడు 153 గొప్ప చేపలను పొందగలిగిరి (యోహాను 21:11). నీవును యేసును ప్రేమించి ఆయన ఆజ్ఞలకు లోబడినయెడల నీ జీవితములో అపజయమునకు బదులుగా జయము పొందుతావు.

## పునరుత్థానుడైన యేసునకు నీ జీవితము తెలుసు కనుక భయపడకుము

యేసుతో "నీవు సమస్తమును ఎరిగినవాడవు" అని పేతురు ఒప్పుకున్నాడు. అందుకు యేసు పేతురు వృద్ధుడై హతసాక్షిగా మరణిస్తాడు అని తెలియజేశాడు (యోహాను 21:17-19). అట్టి మరణము తనకు వద్దని ఆయన యేసును బ్రతిమిలాడలేదు. పేతురు తన మరణమునకు ముందు యేసు చెప్పినట్లుగానే మరణించనైయున్నట్లు గ్రహించాడు (2 పేతురు 1:13). పేతురును చివరగా యేసువలె సిలువ వేయవలెనని నియమించబడినప్పుడు తాను అట్టి మరణమునకు అయోగ్యుడనని గ్రహించి తనను తలక్రిందులు సిలువ వేయవలెనని తన చివరి కోరిక తెలియజేశాడు (యోహాను 21:18). అదే సమయములో పునరుత్థానుడైన యేసు తన శిష్యుడైన యోహాను, యేసు ఇష్టము చొప్పుననే జీవించగలడని తెలియజేశాడు (యోహాను 21:20-23).

కనుక పునరుత్థానుడైన యేసునకు మనము మన జీవితములను సమర్పించుకుందాము. ఆయన మన జీవితమునందలి రోగములను బాధలను భయములను మరియు అన్ని కలవరములను తొలగించి మనకు జయజీవితమును ప్రసాదిస్తాడు.

- జాయ్ చెరియన్

# దేవుని సహస్రనామములు

## 240. అధిక శక్తిగలవాడు - కీర్తన. 147:5

**"మన ప్రభువు గొప్పవాడు ఆయన అధిక శక్తిగలవాడు ఆయన జ్ఞానమునకు మితిలేదు."** - కీర్తన. 147:5

మనము ఆరాధించే ప్రభువు అధిక శక్తిగలవాడు. ఈ నామము నన్నెంతగానో బలపరచింది. మనము మానవబుద్ధితో దేవుని శక్తిని అనుమానిస్తాము. దేవుడు ఈ కార్యము చేయగలడా! ఇది దేవునివలన అవుతుందా! అంటూ ఆలోచిస్తాము. దేవునికి అసాధ్యమయినది ఏదీ లేదు. ఆయన అధిక శక్తిగలవాడు. ఆయన శక్తికి పరిమితి లేదు. ఆయన చేసిన కార్యములు ఎన్నో పరిశుద్ధ గ్రంథములో ఉన్నాయి. ఆయన బండనుండి నీళ్లిచ్చాడు. బండనుండి నీళ్లు రావడము అసాధ్యమే. కాని ఆయన ఆజ్ఞాపిస్తే బండకూడ నీళ్లనిస్తుంది. ఆయన తన బిడ్డలకొరకు ఆకాశమునుండి ఆహారమిచ్చాడు. సాధారణముగా భూమి పంటనిస్తే అది ఆహారముగా సిద్ధమవుతుంది. కాని అధిక శక్తిగలవాడు ఆకాశమునుండి ఆహార మిచ్చాడు. ప్రజలు మాంసాపేక్ష కలిగి సణిగినప్పుడు సణుగులను విన్న దేవుడు ఆకాశమునుండి పూరేళ్లను కురిపించాడు. మన ఇంటికి ఎవరైనా చుట్టాలొస్తే వారికి మాంసాహారము సిద్ధపరచడానికి ఎంతో ప్రయాసపడతాము. కాని అధిక శక్తిగలవాడు లక్షలాది జనములకు మాంసాహారమును సమృద్ధిగా నిచ్చాడు. 'పూరేళ్లు' అంటే బలమైన రెక్కలు గల పిట్టలు. ఆయన ఆకాశమునకు ఆజ్ఞ ఇవ్వగానే తూర్పు గాలి బలముగా విసరజేసి గాలితో పాటు పూరేళ్లు కుప్పలు కుప్పలుగా రాల్చాడు. దేవునికి స్తోత్రము. ఆయన అధిక శక్తిగలవాడు. ఆనాడు ఇశ్రాయేలీయుల మాంసాపేక్షను తీర్చాడు. ఈనాడు వాక్యము ధ్యానిస్తున్న నీ ఆశ ఏమిటి? నీకు ఏది కావాలన్నా అధిక శక్తిగలవాడు నీ హృదయవాంఛలను తీరుస్తాడు. యేసు ప్రభువు శరీరధారిగా ఉన్నప్పుడు ఎంతో మంది రోగులను స్వస్థపరచాడు. ఆయన స్పర్శించిన వారందరు పూర్ణ విడుదలను పొందారు. ఆయన మాట సెలవిస్తే చనిపోయిన లాజరు బ్రదికాడు. ఆయన వాక్కుచేత సమస్తము సృజించాడు. ఆయన అధిక శక్తిగలవాడు. ఆయన మించిన బలముగలవాని చేతిలోనుండి విడిపిస్తాడు. కొన్ని సార్లు మనుష్యులు ఎలాంటి చిక్కు సమస్యల్లో ఇరుక్కుపోతారంటే విడిపించడానికి ఎవరితరము కాదు. అట్టివారిని వారు చిక్కుకున్న వలలో నుండి అధిక శక్తిగలవాడు విడిపిస్తాడు.

**"అప్పుడు - యెహోవా నీవంటివాడెవడు? మించిన బలముగలవారి చేతినుండి దీనులను దోచుకొనువారి చేతినుండి దీనులను దరిద్రులను విడిపించువాడవు నీవే అని నా యెముకలన్నియు చెప్పుకొనును."** - కీర్తన. 35:10

**"బలమునే నడికట్టుగా కట్టుకొనినవాడై తన శక్తిచేత పర్వతములను స్థిరపరచువాడు ఆయనే. ఆయనే సముద్రముల ఘోషను వాటి తరంగముల ఘోషను అణచువాడు జనముల అల్లరిని చల్లార్చువాడు."** - కీర్తన. 65:6,7

ఆయన తన అధిక శక్తిచేత పర్వతములను స్థిరపరుస్తాడు. సముద్రముల ఘోషను అణచువాడు. జనముల అల్లరిని చల్లారుస్తాడు. పోయిన వారము వార్తా పత్రికలో చదివాను. ఒక బిడ్డ చెట్టుమీదనుండి పండ్లు తెంపుకోవడానికి చెట్టెక్కింది. ఆ చెట్టు కొమ్మల మధ్య చుట్టుకొనియున్న పెద్ద కొండ చిలువ ఈ బిడ్డను నడుమువరకు మ్రింగేసింది. గ్రామ ప్రజలు పెద్దగా కేకలు పెడుతూ వారి బలమంతా ప్రయోగించి కట్టెలతో కొట్టి ఎంతో కష్టపడి ఎట్టకేలకు ఆ కొండ చిలువ బారినుండి పాపను రక్షించారు. కొండ చిలువను పారద్రోలడానికి చాలా శక్తికావాలి. ధైర్యము కావాలి. ఆ చిన్న బిడ్డను విడిపించడానికి ఆ గ్రామస్థులు ఎంత ధైర్యము వహించారో చూడండి. ప్రాణాలకు తెగించి సాహసముతో ఆ చిన్నబిడ్డను కొండచిలువ బారినుండి రక్షించారు.

ఆ గ్రామస్థులకు ఇది సాధ్యమయితే, అధిక శక్తిగలవాడు, మనలను విడిపించడా? తప్పకుండ విడిపిస్తాడు. నీవెలాంటి భయంకరమైన పరిస్థితులలో చిక్కుకున్నా, ఎటువంటి ఆర్థిక సమస్యలు నీవనుభవిస్తున్నా దేవునికి సమస్తము సాధ్యము. అధిక శక్తిగలవాడు నీ ప్రతి సమస్య నుండి నిన్ను విడిపిస్తాడు.

సాక్ష్యం : ఒక శుక్రవారము రోజున ఒక యౌవనస్థుడు కన్నీళ్లతో సాక్ష్యమిచ్చాడు. నాకు దాదాపు లక్షన్నర రూపాయల అప్పు వుంది. ఈ అప్పు భారమునుండి నన్నెవరు విడిపిస్తారు. నేను విదేశములకు వెళ్లడానికి ఎంతో ప్రయత్నిస్తున్నాను. వీసా దొరకడము లేదు. అప్పుల బాధతో జీవితముమీద విరక్తి కలుగుతుంది. ఆత్మహత్య చేసికోవాలనుకున్నప్పుడు నాకు ఎవరో ఈ సంఘముగూర్చి, జాయ్ చెరియన్ సిస్టర్ గూర్చి చెప్పారు. మీ ప్రార్థన సహాయము కోరి ఇక్కడకు వచ్చాను. దయచేసి నాకొరకు ప్రార్థించండి అంటూ కన్నీళ్లతో చెప్పాడు. ఉపవాస ప్రార్థనలో సంఘముగా ఆ బిడ్డకొరకు ప్రార్థన చేశాము. ఆయన అధిక శక్తిగలవాడు. ఆయన ప్రార్థనలు ఆలకించేవాడు. వారము రోజుల్లోనే ఆ సహోదరునికి వీసా దొరికింది. ఎంతో సంతోషముతో తెలియచేశాడు. టిక్కెట్ డబ్బులుకూడ లేవు. వారి దగ్గరి బంధువు కనికరించి 2 లక్షల రూపాయలు అప్పుగా ఇచ్చాడు. పాత అప్పులు తీర్చేసి టిక్కెట్ కొనుక్కొని లండన్ ప్రయాణమై వెళ్లాడు. ఎంత గొప్ప దేవుడండి! ఆయన శక్తికి పరిమితి లేదు. తన బిడ్డలపట్ల ఆయన గొప్పకార్యములు జరిగిస్తాడు.

యిర్మీయా ప్రవక్తకు దేవునివాక్కు ప్రత్యక్షమై ఈలాగు సెలవిచ్చింది.

**"యెహోవావాక్కు నాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను. గర్భములో నేను నిన్ను రూపింపక మునుపే నిన్నెరిగితిని, నీవు గర్భమునుండి బయలుపడక మునుపే నేను నిన్ను ప్రతిష్ఠించితిని, జనములకు ప్రవక్తగా నిన్ను నియమించితిని. అందుకు - అయ్యో ప్రభువగు యెహోవా, చిత్తగించుము నేను బాలుడనే; మాటలాడుటకు నాకు శక్తిచాలదని నేననగా యెహోవా నాకీలాగు సెలవిచ్చెను - నేను బాలుడననవద్దు; నేను నిన్ను పంపువారందరియొద్దకు నీవు పోవలెను, నీకాజ్ఞాపించిన సంగతులన్నియు, చెప్పవలెను. వారికి భయపడకుము, నిన్ను విడిపించుటకు నేను నీకు తోడైయున్నాను; ఇదే యెహోవా వాక్కు."** - యిర్మీయా 1:4-8

**"వారు నీతో యుద్ధముచేతురు గాని నిన్ను విడిపించుటకు నేను నీకు తోడై యున్నందున వారు నీపైని విజయము పొందజాలరు; ఇదే యెహోవా వాక్కు."** - యిర్మీయా 1:19

దేవుని వాక్కును ప్రజలకు ప్రకటించడానికి యిర్మీయా భక్తుడు భయపడుతున్నాడు. నేను బాలుడను, నేనేవిధముగా దేవోక్తిని ప్రకటించా లన్నప్పుడు 'అధికశక్తిగలవాడు' నీవు బాలుడననవద్దు. నీవు గర్భములో రూపింపక మునుపే నిన్ను జనములకు ప్రవక్తగా నియమించాను. నేను నీకు తోడైయుంటాను. నీవు భయపడక నేను నీకు ఆజ్ఞాపించిన సంగతులను నీవు తెలియజేయాలి అంటూ ధైర్యపరుస్తున్నాడు.

కొన్నిసార్లు మన కుటుంబములలో గాలి, తుపాను, సముద్రపు

పొంగు లాంటి సమస్యలు వచ్చినప్పుడు ఇక మన పని అయిపోయింది అనుకొన్నప్పుడు, సమస్యలు మనలను ముంచివేస్తాయని అనిపించినప్పుడు ప్రార్థన చేస్తే **అధిక శక్తిగలవాడు** ఒక్కమాటతో పరిస్థితులన్నీ చక్కచేస్తాడు. గాలి తుపాను నిమ్మళపరుస్తాడు. **అధిక శక్తిగలవాడు** అను నామముతో దేవుని స్తుతించి ప్రార్థించినప్పుడు అధికశక్తిగల దేవుడు నీకు సహాయము చేసి నీ పరిస్థితులను సరిచేస్తాడు. ఆయన శక్తికి ఇంత అంటూ పరిమితి లేదు.

## 241. నీ దోషములన్నిటిని క్షమించువాడు

- కీర్తన. 103:3

**"ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు నీ సంకటము లన్నిటిని కుదుర్చువాడు."** - కీర్తన. 103:3

ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు అంటే ఎంత సంతోషము. మనము చేసే దోషములు ఎన్నయినా అన్నిటిని ఆయన క్షమిస్తాడు. పశ్చాత్తాప హృదయంతో ఆయన పాదాలు పట్టుకుంటే నీ దోషములన్నీ యేసురక్తములో కడిగి పవిత్రపరుస్తాడు. ఆయన రక్తము చిందించుట ద్వారా మన పాపములకు, దోషములకు క్షమాపణ లభించింది.

**"ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును."** - 1 యోహాను 1:7

**"మన పాపములను మనము ఒప్పుకొనినయెడల, ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతినుండి మనలను పవిత్రులనుగా చేయును."** - 1 యోహాను 1:9

మన దోషములను క్షమించేవారు ఎక్కడ దొరుకుతారు? మన పాపములనుండి పవిత్రపరిచేవారు ఎవరున్నారు? కేవలము యేసు ప్రభువులోనే మనకు పాపక్షమాపణ వుంది. ఆయనే నీ దోషములన్నింటిని క్షమించువాడు. నీ సంకటములన్నీ కుదుర్చువాడు. కొందరడుగుతుంటారు నేను చాలా ద్రోహాలు చేశాను దేవుడు నన్ను క్షమిస్తాడా? అని. నీవు ఎంత ఘోరపాపివైనా, ఎన్ని ఘోర కార్యములు చేసినా నీవు ఆయన పాదములమీద పడి పశ్చాత్తాప హృదయముతో వేడుకొంటే ఆయన నీ దోషములన్నిటిని క్షమిస్తాడు.

అందుకే పౌలుభక్తుడు ఈవిధముగా వ్రాస్తున్నాడు.

**"పూర్వము దూషకుడను హింసకుడను హానికరుడనైన నన్ను, తన పరిచర్యకు నియమించి నమ్మకమైన వానిగా ఎంచినందుకు, నన్ను బలపరచిన మన ప్రభువైన క్రీస్తుయేసుకు కృతజ్ఞుడనై యున్నాను. తెలియక అవిశ్వాసమువలన చేసితిని గనుక కనికరింపబడితిని."** - 1 తిమోతి 1:12,13

పూర్వము హింసకుడను, దూషకుడను సంఘములను పాడుచేసిన వాడను, పాపులలో ప్రధానుడను అయిన నన్ను యేసుక్రీస్తు రక్తముద్వారా పవిత్రపరిచాడు. నా దోషములన్ని క్షమించాడు. ఏ యోగ్యత లేని నాకు దేవుడు తన అపారమైన కృపద్వారా నన్ను నమ్మి గొప్ప పరిచర్యను అప్పగించాడని పౌలు భక్తుడు అంటున్నాడు. ఎంత గొప్పదేవుడు. ఏ నరుడు ఏ విషయమందు అతిశయించడానికి ఏమీ లేదు. ఒకప్పుడు పాపి. ఆయన దోషములను క్షమించాడు. నమ్మి బాధ్యతలను అప్పగించాడు. దేవునికి స్తోత్రము.

దావీదు భక్తుడు పాపము చేస్తాడు. కాని తన తప్పు తెలిసికొని పశ్చాత్తాప హృదయముతో దేవునికి మొఱ్ఱపెడతాడు. కీర్తన 51 అంతా దావీదు పరిశుద్ధతకొరకు దేవునికి పెట్టిన మొఱ్ఱ.

**"దేవా, నీ కృపచొప్పున నన్ను కరుణింపుము నీ వాత్సల్య బాహుళ్యము చొప్పున నా అతిక్రమములను తుడిచివేయుము. నా దోషము పోవునట్లు నన్ను బాగుగా కడుగుము. నా పాపము పోవునట్లు నన్ను పవిత్రపరచుము."** - కీర్తన. 51:1,2

**"నా పాపములకు విముఖుడవు కమ్ము నా దోషములన్నిటిని తుడిచివేయుము."** - కీర్తన. 51:9

నా దోషము పోవునట్లు నన్ను బాగుగా కడుగుమని భక్తుడు ప్రార్థన చేస్తున్నాడు. పాపాలు అందరూ చేస్తారు. పాపాన్ని ఒప్పుకొని వాటిని వదిలివేయడము చాలా ఉత్తమమైనది.

**"నా దోషమును కప్పుకొనక నీ యెదుట నాపాపము ఒప్పుకొంటిని. - యెహోవా సన్నిధిని నా అతిక్రమములు ఒప్పుకొందు ననుకొంటిని. నీవు నా పాపదోషమును పరిహరించియున్నావు."** - కీర్తన. 32:5

భక్తుడు పాపము చేసి కప్పుకోవడము లేదు కాని పశ్చాత్తాప హృదయముతో తన తప్పులు దేవుని సన్నిధిలో ఒప్పుకున్నాడు. దేవుడు ఆయన పాపదోషమును పరిహరించాడు.

**"అతిక్రమములను దాచిపెట్టువాడు వర్ధిల్లడు వాటిని ఒప్పుకొని విడిచిపెట్టువాడు కనికరము పొందును."** - సామెతలు 28:13

మన దోషములు కప్పుకొనక ఒప్పుకొని దేవుని క్షమాపణ వేడుకొంటే తప్పకుండా దేవుడు కనికరిస్తాడు. ఎందుకంటే ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు.

మాకు ఆస్తిపాస్తులున్నాయి. స్థానమానములున్నాయి. మంచి హోదా కలిగి యున్నాము. మేము చేసిన దోషములు కప్పుకొనే శక్తికూడ మాకుంది అని గర్విస్తున్నావా? ఈ రోజు నీవు కప్పుకునే నీ దోషములే నీ పతనమునకు కారణమవుతాయి. నీ గొయ్యి త్రవ్వేది నీవు చేసిన నీ దోషములే. నీవు చేసిన పాపమే నిన్ను వెంటాడుతుంది. నిన్ను తరిమిపట్టుకుంటుంది. చివరికి నీ పతనమునకు దారితీస్తుంది. అందుకే నీ దోషములన్నిటిని దేవుని సన్నిధిలో ఒప్పుకోవాలి. ఆయన నీ దోషములన్నిటిని క్షమించి తన రక్తములో కడిగి నిన్ను పరిశుద్ధునిగా, పరిశుద్ధురాలిగా చేస్తాడు. పాపాలు చేసి చేసి ఆ పాపముల పునాదిమీద ఏవో అంతస్థులు కట్టాలని ప్రయత్నిస్తారు. కుప్పకూలుతారు కాని ప్రభువు ఏమంటున్నాడంటే నీ పాపములకు క్షమాపణ పొంది ఆ క్షమాపణ పునాదిమీద నీ జీవితము కట్టబడితే ఎటువంటి కదలిక వుండదు. పాప క్షమాపణ పొందకుంటే నేరుగా నరకమునకు వెళతావు. పాపక్షమాపణ పొందితే నిత్య జీవమునకు వారసుడవయి పరలోకము వెళతావు. ఏ పాపము చేసినా ఫరవాలేదు. ఏలాగయినా బయటపడవచ్చని అనుకుంటున్నావా? పాపమువలన వచ్చు జీతము మరణము. మరణం తరువాత తీర్పు దినము వుంటుంది. దేవుని న్యాయపీఠము ముందు నిలువబడవలసిందే. ఇప్పుడు తప్పించుకున్నా అప్పుడు తప్పించుకోలేవు.

**'నా దోషములన్నిటిని క్షమించువాడు'** అని స్తుతించి ప్రార్థించినప్పుడు నీలో ఏవైనా దోషములు, దేవునికి ఆయాసకరమైన సంగతులు వుంటే, పశ్చాత్తాపముతో అడుగు. ఆయన నీ దోషములన్నిటిని క్షమిస్తాడు. నిన్ను కనికరిస్తాడు.

## 242. నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు - కీర్తన. 103:3

"ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు. నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు." - కీర్తన. 103:3

ఆయన నీ సంకటముల్నిటిని కుదుర్చువాడు. అది ఆయన నామము. ఒకసారి నేను ఒక గృహమును దర్శించాను. వారి గృహములో ఫ్రిజ్ మీద ఒక బాబు ఫోటో వుంది. నాలుగు సంవత్సరముల వయస్సు ఉంటుంది. చూడటానికి ఎంతో చక్కగా అందముగా ఉన్నాడు. బాబు ఎక్కడ అని అడిగాను. వారు దుఃఖముతో అమ్మా, బాబు ఈ లోకాన్ని వదిలిపోయాడు. ఒక రోజు చాక్లెట్ కొనుక్కొని రోడ్డు క్రాస్ చేస్తుండగా లారీ గుద్దేసింది. అక్కడికక్కడే మరణించాడు అని చెప్పారు. తల్లిదండ్రుల కళ్లముందే వారు ఎంతో అల్లారుముద్దుగా పెంచిన గారాల బిడ్డ రోడ్డుపై శవమయ్యాడు. ఎంత భయంకరము. ఎంత ఘోరము. ఈ సంకటమును కుదుర్చడానికి ఎవరికి సాధ్యము. దేవునికే ఇది సాధ్యము. ఇది విని నేను చాలా బాధపడ్డాను. ఎందుకంటే నేనుకూడ నాలుగేళ్ల వయస్సున్న నా ప్రథమ కుమార్తెను పోగొట్టుకున్నాను. అది ఎంతగాయము. అది తిరిగి జ్ఞాపకమునకు వస్తే ఎంత బాధ. కాని ఆ గాయము తిరిగి నా జ్ఞాపకమునకు రాకుండా దేవుడు నన్ను తన కృపతో కప్పేశాడు. ఆయనే నీ సంకటములన్నిటిని కుదురుస్తాడు. ఆ తల్లిని అడిగాను - అమ్మా బాబును పోగొట్టుకున్నందుకు బాధపడుతున్నారా? అని. ఆ తల్లి-ఎంతో బాధగానే వుంది కాని ఆ బాబును పోగొట్టుకున్నాక దేవుడు తిరిగి ఇంకొక బాబును ఇచ్చాడు. నా సంకటములన్ని కుదిర్చాడు. **యు.పి.ఎఫ్.**కు రాగానే దేవుని వాక్యమును, దేవుని నామములను వింటుంటే నా దుఃఖము, అంగలార్పు, గాయాలన్నీ మానిపోతున్నాయి. ఆయనే నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు.

దావీదుకు చాలా సంకటములు సంభవించాయి. దావీదు - బత్షెబతో పాపము చేశాడు. పాపము చేసిన తరువాత దావీదు తన నెమ్మదిని సంతోషమును పోగొట్టుకున్నాడు. ఒక పాపము ఇంకొక పాపము చేయడానికి కారణమయింది. నరహత్య గావించాడు. బత్షెబతో పాపం చేసి, ఆమె భర్తయైన ఊరియాను చంపిస్తాడు. తరువాత కన్నబిడ్డ చనిపోయింది. పాపమువలన వచ్చిన ఫలితమేమిటి? దేవునికి దూరమయ్యాడు. దేవునితో ఉన్న సహవాసమును కోల్పోయాడు. చాలా బాధపడ్డాడు. తిరిగి పశ్చాత్తాపముతో దేవుని సన్నిధిలో ఉపవాసముంటూ ప్రార్థించాడు. దేవుడు అతని సంకటములు కుదిర్చాడు. పోగొట్టుకున్న కుమారునికి బదులుగా మరియొక కుమారుని అనుగ్రహించాడు. అతడే జ్ఞానియైన సొలొమోను. ఎప్పుడయితే పశ్చాత్తాప హృదయముతో ఏడ్చి అంగలార్చి దేవుని ముఖమును వెదికాడో దేవుడు కనికరించాడు. ఆయన యొద్ద కృప దొరుకుతుంది. క్షమాపణ దొరుకుతుంది. తన పాపములకు ప్రాయశ్చిత్తము పొందాడు. తరువాత దావీదు రాజ్యము, కిరీటము, ఐశ్వర్యము ఇవన్నీ దేవుని కనికరము కృపచేత పొందాడు. దేవునికి స్తోత్రము.

నీవు జీవితములో ఏదైనా పోగొట్టుకున్నావా? సంకటములో ఉన్నావా? నీకీ రోజు శుభవార్త. ఆయనే నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు. నా కుమార్తె చనిపోయినప్పుడు నేను ఒంటరిగా తలుపులు వేసికొని 24 గంటలు ఏడ్చేదానను. చాలా అల్లారుముద్దుగా పెంచుకున్నాను. ఆమే లోకముగా బ్రదికాను. అట్టి కుమార్తె చనిపోగానే ఇంక నేను బ్రదుకలేను. చనిపోతే మేలు అనుకొని ఆత్మహత్య ప్రయత్నాలు చేశాను. ఆ బిడ్డ వేసికొన్న బట్టలు ఆడుకున్న బొమ్మలు, స్కూల్‌కు పంపాలని చేసిన ప్రయత్నాలు అన్నీ నా ముందు కనపడుతుంటే, అనుక్షణము పాప జ్ఞాపకాలు నా కళ్ళముందు కనపడుతుంటే ఎంతగానో ఏడ్చేదానిని. ఆ బిడ్డ లేకుండా నేను జీవించలేను. ఇంక నా జీవితము ముగిసిపోతే బాగుండునని అనుకున్నప్పుడు అప్పుడు దేవుడు తన కృపను నా మీద కుమ్మరించాడు. నా సంకటములన్ని ఆయన కుదిర్చాడు. దేవునికి స్తోత్రము. తిరిగి దేవుడు నాకు ఇద్దరు కుమారులను, కుమార్తెను ఇచ్చాడు. అంతే కాకుండా క్రీస్తులో అనేకమంది కుమారులను, కుమార్తెలను ఇచ్చాడు. నా పరిచర్య సరిహద్దులు ఎంతగానో విస్తరింపజేశాడు. ప్రభువుయొద్దకు వచ్చినప్పుడు నా సంకటములన్ని తీరిపోయాయి.

ఏదైనా నయముకాని రోగము నిన్ను బాధిస్తుందా? నీవు ప్రభువు నందు విశ్వాసముంచు ఆయన అధిక శక్తిగలవాడు. ఎటువంటి వ్యాధి నీవనుభవిస్తున్నా ఆయన నిన్ను బాగుచేయగలడని నీవు నమ్మాలి. క్యాన్సర్ వ్యాధినుండి ప్రభువు స్వస్థపరచగలడని నీవు నమ్మాలి. గ్రుడ్డివారు - యేసుప్రభువును చూచి, అయ్యా, దావీదు కుమారుడా మమ్మును కరుణించుమని అడిగినప్పుడు - యేసుప్రభువు నేను ఈ కార్యము చేయగలనని మీరు నమ్ముతున్నారా? అని అడిగాడు. అందుకు వారు అవును ప్రభువా, మేము నమ్ముతున్నామని అన్నారు. అప్పుడు ప్రభువు - మీ నమ్మికచొప్పున మీకు కలుగును గాక అన్నాడు. ఈ రోజు ఈ నామమును ధ్యానిస్తున్న ప్రతి దేవుని బిడ్డ నమ్మాలి. ఆయన నీ రోగాన్ని బాగు చేస్తాడని, నీ కుటుంబములో అశాంతిని, అసమాధానమును తీసివేస్తాడని, నీ బాధలన్నీ తీరుస్తాడని, నీ సమస్యలు పరిష్కరిస్తాడని, నీ పిల్లలను భక్తిమార్గములో నడిపిస్తాడని నీ గాయములన్ని మాన్పుతాడని, నీ ఆర్థిక ఇబ్బందులన్నీ తొలగిస్తాడని, నీ కుటుంబములో మరణము వల్ల కలిగే గాయమును, ఎడబాటును మాన్పివేస్తాడని, నీ సంకటములన్ని కుదుర్చువాడని. ఎందుకంటే ఆయనే 'నీ సంకటములను కుదుర్చువాడని' ఆయన నామము. సిలువలో ఆయన నీ ప్రతి సంకటమును కుదిర్చాడు. నీ పాపము, రోగము, శాపము, భయము, ఆందోళన, పిరికితనము ఏదైనా సరే సిలువలో ప్రతి సంకటమును కుదిర్చాడు. ఎవరి మారుమనస్సు కొరకు నీవు అనేక సంవత్సరములనుండి ప్రార్థిస్తున్నావో ఆయన రక్షింపబడి భక్తుడయిపోతాడు. ఎందుకంటే నీవు ఆశ్రయించిన దేవుడు ఎలాంటివాడంటే ఆయన నీ ప్రతి సంకటమును కుదుర్చువాడు. నీవు ఎలాంటి సంకటములో ఉన్నా, నా సంకటములన్నిటిని కుదుర్చువాడు' అను నామముతో స్తుతించి ప్రార్థించు. తప్పక ఆయన నీ ప్రతి సంకటమును కుదర్చగలడు.

- సశేషం

### ప్రత్యేక ప్రార్థనలు

ప్రతి రోజు ఉ॥ 7 గం॥ల నుండి 8 గం॥ల వరకు యు.పి.ఎఫ్. ప్రార్థన గోపురంలో ప్రార్థనలు జరుగును.

| | | |
|---|---|---|
| **సోమవారము** | - | వివాహముకాని యువతులకొరకు |
| **మంగళవారము** | - | వివాహముకాని యువకులకొరకు |
| **బుధవారము** | - | ఆర్థిక అవసరతలకొరకు |
| **గురువారము** | - | సంతానములేని వారికొరకు |
| **శుక్రవారము** | - | అనారోగ్యముతో ఉన్నవారికొరకు |
| **శనివారము** | - | కుటుంబములోని సమస్యలకొరకు |

పైన తెలిపిన అవసరతలుగలవారు మీ నియమిత రోజున పాల్గొని విడుదల ఆశీర్వాదం పొందగలరు.

# దేవుని వెయ్యి వాగ్దానములు

గత సంచిక తరువాయి...

## 86. మిమ్మును అనాథలనుగా విడువను, మీ యొద్దకు వత్తును" - యోహాను 14:18

ఇది గొప్ప ఆదరణకరమైన వాగ్దానము. ఈలోకంలో యేసుప్రభువును కలిగిన మనము అనాథలము కాదు. నాకు ఎవరూలేరు, నేను ఒంటరివాన్ని, నాకు దిక్కు ఎవరూ లేరు అని ఏ విశ్వాసీ పలికే అవసరంలేదు. ఒక రోజు ఓ తల్లి ఫోన్‌లో ఏడుస్తూ ఉంది. అమ్మా! నా కుమార్తెకు 30 సంవత్సరాలు దాటిపోయాయి, ఇంకా వివాహము కాలేదు నాకు దిక్కు ఎవరూ లేరు, నాకెందుకు పెళ్లి చేయలేదు? నాకన్నా ముందు పుట్టిన ముగ్గురికి చేసేశావు, నాకు పెళ్లి కావాలి, లేకుంటే నన్నెవ్వరు చూస్తారని ఏడుస్తుందని తన బాధంతా నాతో చెప్పుకొంది. ఆ బిడ్డను నా దగ్గరికి పంపు అని ధైర్యపరచి ప్రార్థించాను. ఆ తల్లి ఎంతో ఆదరింపబడింది.

నీకు పెళ్లి అయినా, కాకున్నా నీవు దిక్కులేనివాడివి, దిక్కులేనిదానివి కాదు గొప్ప దేవుడు మనకు ఉన్నాడు. పెళ్లి అయినవారందరు సుఖంగా ఉన్నారని చెప్పలేము పెళ్లి తర్వాత నీకు సమస్యలు ఎదురైతే నీవు ఒంటిరిగా వాటిని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఏ విషయంలో కూడా సంబరపడే దినాలు కావు ఇవి. నీవు దేవుని వాగ్దానాలయందే ఆనందించాలి. అవే నీకు ఆదరణ కలిగిస్తాయి.

దేవుడు నిన్ను ఆనాథగా విడువడు, నీయొద్దకు వస్తాడు. కొందరికి ముసలితనం, వార్ధక్యం అంటే భయం. ఇప్పటినుండే ఆలోచిస్తారు. ముసలితనంలో నన్నెవ్వరు చూస్తారు? నా నడుము వంగిపోయి కర్ర నా చేతికి వచ్చినప్పుడు నాకు దిక్కెవ్వరు? అప్పటివరకు ఎవరికి ఏమి సంభవిస్తుందో తెలియదు. నీవు ఇవన్నీ ఆలోచించే పని లేదు. నీతిమంతుడు విశ్వాసమూలంగా బ్రతుకుతాడు. నీవు దేవునిలో ఉండి, విశ్వాసము పెంపొందించుకొని వాగ్దానాలను హత్తుకొని ఉండాలి. అప్పుడు నీకు ఏ కొదువ ఉండదు. దేవుడు నిన్ను అనాథగా చేయువాడు కాదు. దేవుడే మనకు దిక్కు.

**"అయినను ఆ బలాధిక్యము మా మూలమైనది కాక దేవునిదై యుండునట్లు మంటి ఘటములలో ఈ ఐశ్వర్యము మాకు కలదు. ఎటుబోయినను శ్రమపడుచున్నను ఇరికింపబడువారము కాము; అపాయములో నున్నను కేవలము ఉపాయము లేనివారము కాము. తరుమబడుచున్నను దిక్కులేనివారము కాము; పడద్రోయబడినను నశించువారము కాము. యేసుయొక్క జీవము మా శరీరమందు ప్రత్యక్షపరచబడుటకై యేసుయొక్క మరణానుభవమును మా శరీరముందు ఎల్లప్పుడును వహించుకొని పోవుచున్నాము."**

- 2 కొరింథీ. 4:7-10

అపొస్తలుడైన పౌలు ఇలా అంటున్నాడు. మేము లోకంలో శ్రమపడుచున్నందున మీకు దిక్కులేనివారముగా కనబడుచున్నామా? కాదు, మేము యేసుక్రీస్తుయొక్క మరణానుభవం మా శరీరములో అనుభవిస్తున్నాము. ఆయన శ్రమలో పాలిభాగస్థులుగా ఉన్నాము. గాని దిక్కులేనివారము కాదు. యేసు జీవము మా శరీరమందు ప్రత్యక్షపరచ బడుచున్నది. వారికి అపాయం సంభవించినప్పుడు వారి ఉపాయం ప్రార్థన, దేవుని వాక్యము. వెంటనే ప్రార్థనకు వెళ్లారు. వారి జీవితాల్లో గొప్ప జయం కలుగుతుంది. యేసుక్రీస్తు నామము మహిమపరచబడుతుంది. అంతేగాని దేవుని బిడ్డలు ఎన్నడూ ఆనాథలు కారు.

యోహాను 14వ అధ్యాయంలో - యేసు ప్రభువు తాను సిలువ మరణము పొందిన తరువాత శిష్యులు ఒంటరితనం భరియించలేకపోతారని ముందుగానే వారిని సిద్ధపరుస్తున్నాడు. శారీరకంగా ఒంటరివారిగా మిమ్మును వదలి వెళ్తున్నానని అనుకొంటున్నారా? నేను మిమ్మును వదలను మీకు వాగ్దానము చేసిన పరిశుద్ధాత్మద్వారా ఎల్లవేళల మీకు తోడుగా ఉంటాను. మీయొద్దకు వచ్చి నివసిస్తాను అని తెలియజేస్తున్నాడు.

**"నేను తండ్రిని వేడుకొందును, మీయొద్ద ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్యస్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును. లోకము ఆయనను చూడదు, ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొందనేరదు; మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతోకూడ నివసించును, మీలో ఉండును. మిమ్మును అనాథలనుగా విడువను, మీ యొద్దకు వత్తును."**

- యోహాను 14:16-18

ఆయన మీలో, మీతో ఉంటాడు. మిమ్మును అనాథలనుగా విడువడు. ఆత్మరూపకంగా సంఘముల మధ్య సంచరిస్తాడు. ఎక్కడ ఇద్దరు ముగ్గురు నా నామమున కూడియుంటారో వారి మధ్య ఆయన ఉంటాడు. మనము ఎవరమూ కరెంట్‌ను చూడలేదు గాని దాని ప్రభావమును చూస్తున్నాము, వెలుతురును అనుభవిస్తున్నాము. నీవు యేసుప్రభువును శారీరకంగా చూడలేదు కాని ఆయన సన్నిధిని అనుభవిస్తావు. ఆయన నిన్ను అనాథగా వదిలిపెట్టడు. నీవు ఎప్పుడైనా ఒంటరితనంతో బాధపడుతున్నప్పుడు, నమ్ముకున్నవారందరు నీకు దూరమైనప్పుడు ఈ వాగ్దానము ఎత్తిపట్టి ప్రార్థించు. నీతో ఉన్న దేవుడు నీ అవసరతలన్నీ తీరుస్తాడు.

కొన్ని సార్లు మనము మన కుటుంబస్తుల మధ్యలోనే ఉంటాము. వందమంది మన చుట్టూ ఉంటారు గాని మన హృదయంలో ఒంటరితనం ఉంటుంది. Water water every where not a drop to drink. బంధుబలగము అంతా ఉంటారు గాని నీ హృదయంలోని బాధ పంచుకునేవారు ఎవరూ ఉండరు. అప్పుడు నీవు అనాథగా మిగిలి పోయావని అనుకోకు. ప్రభువుతో మాట్లాడు ప్రభువుతో సన్నిహిత సంబంధము కలిగి ఆయన వాగ్దానాలను జ్ఞాపకము చేసికో. ప్రభువు నిన్ను వదిలిపెట్టడు.

ఒకసారి ఓ సహోదరి - నేను ఇంట్లో ఒంటరిగా ఉంటాను. నాకు ఎవరూ లేరు. నేను ఇల్లు కట్టుకున్నాను నాకు మంచి ఉద్యోగం ఉంది గాని నా భర్త నా దగ్గరికి రాడు. మాకు పిల్లలు కూడా లేరు. నేను ఒంటరిదాననైపోయానని చెప్పింది. నేను-నీవు ఒంటరి దానవు కావు. తండ్రి కుమార పరిశుద్ధాత్మయైన త్రియేక దేవుడు నీలో ఉన్నాడు. నీవు అసలు ఒంటరిదానివి కాదని చెప్పాను. నీవు ఎక్కడికైనా ఒంటరిగా ప్రయాణిస్తూ ఒంటరితనాన్నిబట్టి బాధపడుతున్నావా? నీతో త్రియేక దేవుడు వస్తున్నాడు. మనం ఒంటరివారము, దిక్కులేనివారము కాదు. అనాథలం అసలే కాదు.

నా సాక్ష్యం: యు.పి.ఎఫ్. సంఘము వెనకే మా ఇల్లు ఉంటుంది. అయితే అది మా పెద్దన్న పాస్టర్ అబ్రాహాము గారిది. నేను ఆ ఇంట్లో ఉండి దేవుని సేవ చేస్తున్నాను. అయితే 2.9.2003న మీరు ఈ ఇల్లు ఖాళీ చేయాలని నోటీస్ వచ్చింది. మా వదిన ఆ నోటీస్ పంపినప్పుడు నేను ఆమెనేమీ తప్పుపట్టలేదు. అది ఆమె ఇల్లు. కావున నేనేమీ బాధపడలేదు. ఇక్కడ దేవుని సేవ చేయాలి. కాని వారు ఖచ్చితంగా వెళ్ళిపోమన్నారు. అప్పుడు నేను 8.8.2003 నుండి 28.8.2003 వరకు 21 రోజులు ఒక గ్లాస్ గంజి మాత్రము త్రాగుతూ ఉపవాసం ఉండి 'ప్రభువా! నీ చిత్తము. పొమ్మంటే పోతాను. గాని సంఘ విశ్వాసులందరిని అనాథలుగా చేస్తావా? ఇంత మంది

ప్రతి ఆదివారం, ప్రతి రోజు నీ వాక్యం వింటూ నీపై ఆధారపడ్డాము. నీవు మమ్మును అనాథలుగా చేయవు' అని ప్రార్థిస్తూ దేవుడు తప్పకుండా ఏదో అద్భుతకార్యం జరిగిస్తాడని విశ్వసించాను. ప్రార్థించి ఉపవాసం అనే డైరీ తీసికొని ఒక్కోరోజు నా అనుభవం వ్రాస్తున్నాను. 3వ రోజు నా గదిలో ఓ వాగ్దానం **'మిమ్మును అనాథలనుగా విడువను, మీయొద్దకు వత్తును.'** – యోహాను 14:18 కనబడింది. నేనెంతో ఆశ్చర్యపోయాను. డైరీలో అతికించి దానిమీద చెయ్యిపెట్టి ప్రార్థించాను. 21 రోజుల్లో జరిగిన కార్యాలు ఎంతో అద్భుతం! ఒకటి మా అన్న కుమారుని వివాహం జరిగిపోయింది. రెండవది మేము ఇక్కడే ఉండేలా ఓ కుదురుబాటు కలిగింది. మా అన్నకుమారుని వివాహమైనాక ఇరువురు కుటుంబాలు ఒకే ఇంట్లో కష్టపడుతున్నాము. మాకు సఫిల్‌గూడలో ఇంతకన్నా పెద్ద గృహం నా భర్త చెరియన్‌గారు చాలా సంవత్సరాల క్రితం కట్టించారు. అక్కడికి వెళ్ళి హాయిగా ఉండొచ్చు గాని సేవ ఎవరు చేయాలి? అక్కడి సుఖం కోరి వెళ్తే అందరూ అనాథలౌతారు ఎలా? అని భారంతో ఉన్నప్పుడు అతని వివాహంద్వారా దేవుడు ఓ గొప్ప ఏర్పాటు చేశాడు. మేము మా గృహం వారికి ఇచ్చాము. వారి గృహంలో మేము ఉన్నాము. ఫర్వాలేదు సేవకు వాడుకోమన్నారు. కిరాయి కడుతున్నాము. ఆ మాటనుబట్టి దేవునికి స్తోత్రములు. దేవుని కార్యము నెరవేరింది. దేవుడు జనుల ప్రార్థన అంగీకరించాడు. లేకుంటే నేను ప్రతిరోజు 20 కి.మీ. ప్రయాణం చేసి రావడం కష్టతరంగా ఉండేది. మిమ్మును అనాథలనుగా విడువను అని చెప్పిన దేవుడు సత్యము. దేవుని ఆత్మతో సత్యముతో ఆరాధిస్తే మనల్ని వదిలిపెడతాడా? నిన్ను అనాథగా విడువడు, నీ యొద్దకు వచ్చి నిన్ను ఆశీర్వదిస్తాడు. కావున నీవు నీ అవసరతల్లో దేవుని అడిగి దేవుని దగ్గరినుండి సహాయం పొందాలి.

## 87. నేను మీకు విశ్రాంతి కలుగజేతును.

– మత్తయి 11:28

**"ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును."** – మత్తయి 11:28

మనుష్యులు విశ్రాంతికావాలని ఎంతో తపనపడతారు. నెమ్మది కొరకు మనిషి ప్రాకులాడుతుంటాడు. చాలా మందికి ధనం ఎక్కువైతే నెమ్మది అంత తక్కువౌతుంది. దేవుని సన్నిధి ఎక్కువైతేనే లోకములో నీకు నెమ్మది లభిస్తుంది. కొన్ని సంవత్సరాల క్రితం బంజారాహిల్స్‌లోని ఓ పెద్ద ధనవంతుని ఇంట్లో దొంగలు పడి కిటికీగుండా 14 సంవత్సరాల బాబును పంపించి గొళ్ళాలన్నీ తెరచి 75 తులాల బంగారం, 90 వేల నగదు దొంగిలించారు. వారికి ఏమీ లేకుండా చేశారు. పెద్ద ధనవంతుడు ఒక్కరాత్రిలోనే పేదవాడు అయిపోయాడు. కాని దేవునిలో ఉన్నవారికి పేదరికం లేదు. ఏ దొంగ నీ హృదయములో ఉన్న వాక్యాన్ని అపహరిస్తాడు? ఏ దొంగకు దేవుడు, దేవుని మాటలు కావాలి? ఒకసారి సంఘవిశ్వాసియైన ఒకని కొట్టి తనవద్ద ఉన్నది లాక్కొనుటకు దొంగలు వచ్చారట. ఆ ప్రక్రియలో అతని జేబులోనుండి 'దేవుని వాగ్దానాలు' బుక్ క్రిందపడితే వారు ఏ.. ఇతను ఎవరో దేవుని బిడ్డ, ఇతన్ని వదిలివేయి అని చెబితే వదిలిపెట్టారంట. ఈ లోకంలో మనకు ఉన్నవి వారికి అవసరము లేదు.

దేవుడే నీకు విశ్రాంతినిస్తాడు. నీకు ధనం ఎక్కువైతే విశ్రాంతి దొరకదు. బంధువులు ఎక్కువైతే విశ్రాంతి, తీరిక అసలే ఉండదు. కొందరు బంధువులు ఎక్కువైతే విశ్రాంతి, నెమ్మది ఉంటుందని అనుకుంటారు. కాని గుడికి రావడానికికూడా అవకాశం ఉండదు. మరికొందరు బలము ఎక్కువైతే విశ్రాంతి దొరుకుతుందనుకుంటారు గాని తిండి ఎక్కువై ఎన్నో రోగాలు వస్తాయి. అనేక తిప్పలు పడాల్సివస్తుంది. అయితే నీ చుట్టూ అనేకసమస్యలు ఉన్నను నీవు ప్రభువు సన్నిధికి వచ్చినప్పుడు నీకు విశ్రాంతి లభిస్తుంది. ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా! అని ప్రభువు సార్వత్రికంగా ఆహ్వానిస్తున్నాడు. ప్రతి జాతి, మతం, కులం ఇందులో ఉన్నాయి. ఏ భేదము లేకుండా నీవు ఎవరివైనా ఆయన సన్నిధికి వస్తే నీకు విశ్రాంతి లభిస్తుంది. దేవుని సన్నిధి వెదికేవారి ప్రాణములకు నిశ్చయంగా విశ్రాంతి, నెమ్మది లభిస్తుంది. దేవుని వెదకడమే గొప్ప జ్ఞానం. ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా! నా యొద్దకు రండి! నేను ప్రతి రోగమును నయము చేస్తాను, ప్రతి పాపాన్ని శాపాన్ని తొలగిస్తాను, మీ ప్రాణములకు నెమ్మది కలుగజేస్తాననే ఈ వాగ్దానం ఏ వేదాల్లో, మతగ్రంథాల్లో లేదు, ఏ యుగపురుషుడు, మతాధికారి పలుకలేదు. ప్రభువు ఒక్కడే అమూల్యమైన మాటను లోకములో పలికాడు, నెరవేరుస్తున్నాడు.

మనకు సమస్యలు రాగానే మనల్ని దూరం చేసికోవడానికి ప్రయత్నిస్తుందీ లోకము. నీవు ఏడిస్తే... ఏంటి? ఎప్పుడూ ఏడుస్తావు అని అంటుంది లోకము. కాని ప్రభువు అలా అనడు. బిడ్డా! ఏడుస్తున్నావా? నా దగ్గరికి రా! అని నిన్ను ఆదరించి నెమ్మది నిస్తాడు. లోకం నీవు ఏడుస్తుంటే పో! ఊరికే ఏంటి ఏడ్చేది అని విసుక్కుంటుంది. నీవు అప్పు అడిగితే ఒక్కసారి ఇస్తారేమో! ఆ ఒక్కసారి కూడా ఇవ్వనివారు ఉన్నారు. నిన్ను చూడగానే ఆ వచ్చింది అప్పు అడగడానికి అని నీవు ఒక ద్వారంగుండా వస్తుంటే వారు ఇంకో ద్వారంగుండా పారిపోతారు. కాని ప్రభువు అలాకాదు. ప్రయాసం, దు:ఖంతో నీవు ఉన్నావా? రా! నా సన్నిధికి నేను నీకు విశ్రాంతినిస్తాను అని అంటున్నాడు.

కొందరు నెమ్మదిలేక కార్నర్, టీ, పాయింట్ దగ్గర కలిసికొని మాట్లాడుతూ ముఖమంతా విచారం చేతిలో సిగరెట్ పట్టుకొని ఉంటారు. విశ్వాసికి ఇవి తగవు. అలాంటి ప్రవర్తన ఎన్నడూ నీకు నెమ్మది నీయదు. అలాచేస్తే లోకంలో నీ ద్వారా దేవుని నామం దూషింపబడుతుంది. నీవు ప్రార్థన ఆలయానికి, దేవుని సన్నిధికి రా! నీవు నీ మిత్రులతో కలసి దేవుని సన్నిధికి రా! ప్రభువు సమస్త జనులను రమ్మని పిలుస్తున్నాడు. కొందరు సహోదరీలు దేవుని వాక్యము వింటూనే ఉన్నా వారికి నెమ్మది, సమాధానము ఉండదు. ధనం లేదు, పిల్లలకు ఫీజు లేదు అదీఇదీ అని ఇరుగుపొరుగు వారింటికి వెళ్ళి ఉన్న గోడంతా చెబుతారు. ముసలమ్మ ముచ్చట్లతో సమయం గడపకుండా దేవుని ఆలయానికి వచ్చి మోకరించి ప్రార్థించు. ప్రభువా! నీవు వాగ్దానము చేశావు నాకు నెమ్మది లేదు నీ సన్నిధికి వచ్చాను. నాకు నెమ్మది దయచేయుమని ప్రార్థించు. దేవుడు మాట తప్పడు అబద్ధమాడడు. నీవు నీ సమయమును వ్యర్థంగా పోనియ్యక సద్వినియోగము చేసికో. ప్రభువు ఇచ్చిన వాగ్దానము తప్పక నీయెడల నెరవేరుతుంది. నీకు విశ్రాంతి లభిస్తుంది.

## 88. ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు నిద్రపోడు.

– కీర్తన 121:4

ఇశ్రాయేలు అంటే దేవుని నిబంధన జనము, వాగ్దాన సంతానము. యేసు ప్రభువును విశ్వసించినవారందరు ఇశ్రాయేలు సంతతే. దేవుడు అబ్రాహాముకు చేసిన వాగ్దానానికి యేసుక్రీస్తు సిలువ మరణంద్వారా మనమూ వారసులమైయున్నాము. కావున మనము ఈ వాగ్దానాన్ని స్వతంత్రించుకోవాలి. పెద్ద ఇల్లు నిర్మించుకున్నవారు ఇంటి భద్రతకొరకు వాచ్‌మెన్ (కాపలదారు)ని పెడతారు. అతను రాత్రంతా కునుకకుండా నిన్ను, నీ ఇంటిని కాపాడుతాడు. రాత్రి 12 గంటలకి వచ్చి 2,3 సార్లు తలుపుతట్టి నేనున్నానని చెప్పి మరలవెళ్ళి గురకపెట్టి నిద్రపోతాడు. ఆ సమయంలో దొంగవస్తాడు అంతా దోచుకొని పోతాడు. తల్లి బిడ్డకు అన్నం పెట్టి లాలిపాడి నిద్రపుచ్చిన తర్వాత ఈమె కూడా నిద్రపోతుంది. ఆ తల్లి కునుకక, నిద్రపోక బిడ్డను కాపాడుతుంది అని లేదు ఆమెకూ నిద్రకావాలి. కాని ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు, నిద్రపోడు. ఎంత గొప్ప వాగ్దానం. దేవుని దృష్టి ఎల్లప్పుడు నీ మీద ఉంటుంది. నిన్ను నీ భక్తి జీవితాన్ని, నీ ప్రవర్తనను కాపాడుతాడు. బయటకు వెళ్ళినప్పుడు నీవు ఎక్కడున్నా దేవుని కృప నిన్ను కాపాడుతుంది.

కొన్ని సంవత్సరాల క్రితం దీపావళి పండుగ తర్వాత రోజే ఆదివారపు సాయంకాల ఆరాధన వచ్చింది. నా గుండెలో భయం వేసింది. ముందే చెబితే ఆరాధనకు ఎవరూ రారు. గనుక ప్రార్థించాను. మొదట ఆదివారం రోజునే దీపావళి రానందుకు దేవుని స్తుతించాను. శనివారమే వచ్చినా ఆదివారము కూడా ఆకాశంలో నిప్పురవ్వలు ఎగురుతూ ఉంటాయి. సంఘ విశ్వాసులు ఆదివారం సాయంకాల ఆరాధనకు వచ్చి మందిరంలో, మందిరం వెలుపల, మందిరముపైన, మందిరం చుట్టూ ఉండే వీధుల్లో కూర్చుంటారు. ఏదైనా తారాజువ్వ జుయ్‌మని వచ్చి ఎవరితలపైనైనా పడితే ఎలా? రాకెట్ వంటివి ఏమైనా వచ్చి పడితే ఎలా? అని ప్రార్థించాను. జనాలు వస్తారా? అనుకున్నాను గాని యథాప్రకారంగా ఆదివారం వచ్చింది. అందరూ ఆరాధనకు వచ్చి మందిరం లోపల, బయట, పైనా నిండిపోయారు. ఆకాశంలో నిప్పురవ్వలు ఎగురుతూనే ఉన్నాయి. పెద్ద పెద్ద శబ్దాలు వినిపిస్తున్నాయి. ప్రసంగం అయిపోయింది. ఆరాధన బాగా జరిగింది. అంతా ముగిశాక అన్నీ పర్యవేక్షించిన నా పెద్ద కుమారుడు నా దగ్గరికి వచ్చి 'మమ్మీ! ఓ తారాజువ్వ వచ్చి మందిరంపైన పడింది గాని ఏ హాని కలుగలేదు. ఒకరి కాళ్ల దగ్గర పడి ఆరిపోయింది. అని చెప్పాడు. ఆ మరుసటిరోజు ఈనాడు పత్రికలో వచ్చింది ఓ భయంకరమైన వార్త. అదే ఆదివారం సాయంత్రం (మేము ఆరాధిస్తున్న సమయంలో) అంబర్‌పేటలో 30 సంవత్సరాల యౌవనస్థుడు దివాళి పండుగ సంబరంగా ఉండాలని, సంతోషించాలని ఓ మిర్చిబండి దగ్గర మిర్చి తింటున్నాడట. ఓ తారాజువ్వ వేగంగా వచ్చి అతని కళ్ళల్లో పడితే కళ్లమంట భరించలేక ఎటూ తోచక అక్కడున్న కడాయిలో ఉన్న నూనెలో ముఖం పెట్టేశాడట. ఎంత భయంకరం. నేను దాన్ని కట్‌చేసి నా స్క్రాప్ బుక్‌లో అంటించాను. దేవుడు మనల్ని ఎంతగా కాపాడుతున్నాడు. ఆ యౌవనస్థుడు ఆనందించుటకు, దీపావళి చూచుటకు బయటకు వచ్చాడు. మేము దేవుని ఆరాధించుటకు బయటకు వచ్చాము. ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు నిద్రపోడు. ఆ బిడ్డ స్థితి ఎంత భయంకరము. ఆనందించుటకు బయటకు వచ్చిన అతనికి ఎంతటి ప్రమాదం సంభవించింది. రాకెట్ వచ్చి కంట్లోపడి కనుగ్రుడ్డు పోయింది. ఆ ముఖంతో అటూ, ఇటూ తడుముతూ వెళ్లి కడాయిలో పెడితే ముఖమంతా కాలిపోయి 80శాతం బొబ్బలు వచ్చినవి. బ్రతకడం కష్టం, బ్రతికినా కంటిచూపు ఉండదని వైద్యులు అంటున్నారు. విశ్వాసులు ఈ వాగ్దానాన్ని పొందాలి. దేవుని స్తుతించాలి. ఎంత గొప్ప దేవుని మనము కలిగి ఉన్నాము. ఇది మన ధన్యత. దేవుని బిడ్డగా ఈ లోకంలో ఉండడం మన భాగ్యము. దేవుడు ఎప్పుడూ నిన్ను తన రెక్కల నీడలో భద్రపరుస్తున్నాడు. కునుకక నిద్రపోక నిన్ను కాపాడుతున్నాడు. **"యెహోవా పట్టణమును కాపాడనియెడల దాని కావలికాయువారు మేలుకొని యుండుటవ్యర్థమే."**

– కీర్తన 127:1

దేవుడు కాపాడనియెడల కాపుదలకొరకు నీవు చేయు ప్రయాసములన్నీ వ్యర్థమే గనుక దేవుని కాపుదలకొరకు నిరంతరము ఈ వాగ్దానము ఎత్తిపట్టి ప్రార్థించు.

❀– సశేషం

## యు.పి.ఎఫ్. ఇంగ్లీషు ఆరాధన

యు.పి.ఎఫ్. **ఇంగ్లీషు ఆరాధన** ఏప్రిల్ 3వ తేది నుండి ప్రతి ఆదివారము సా॥ 4 గం॥ల నుండి 6 గం॥ల వరకు ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్, అడిక్‌మెట్‌లో జరుగును.

అనంతరం సా॥ 6 గం॥ల నుండి రా॥ 8.30 ని॥ల వరకు **తెలుగు ఆరాధన** జరుగునని తెలియజేస్తున్నాము.

***అందరికీ ఆహ్వానము*** – జాయ్ చెరియన్

## 40 రోజులు సిలువ ధ్యానములు

15.2.2016 నుండి 25.3.2016 వరకు 40 రోజుల సిలువ ధ్యానములు ప్రతి రోజు ఉ॥ 4 గం॥ల నుండి 7 గం॥ల వరకు యు.పి.ఎఫ్. రాంనగర్ ఆలయంలో జయకరంగా జరిగాయి.

**"దేవునియొద్దనుండి ఒక మాట"** అనే శీర్షికపై రెవ. డా. జాయ్ చెరియన్ గారు వర్తమానములు అందించారు. వివిధ సంఘాలకు చెందిన దైవజనులుకూడ పాల్గొని సిలువ వర్తమానములు అందించారు. జనులు అధిక సంఖ్యలో పాల్గొని దైవ దీవెనలు పొందారు.

25.3.2016 **శుభ శుక్రవారము** ఆరాధన ఉ॥ 6 గం॥ల నుండి 9 గం॥ల వరకు ఎంతో జయకరంగా జరిగింది. యేసు క్రీస్తు సిలువపై పలికిన ఏడు మాటలను గూర్చి దైవజనులు వాక్యోపదేశము అందించారు. జనులు భక్తి శ్రద్ధలలో పాల్గొని ప్రార్థనలు సలిపారు. ఆవరణం మరియు మిద్దె మీద విశ్వాసులతో నిండిపోయింది. రెవ.డా. జాయ్ చెరియన్ గారు అందరికీ శుభములు తెలియజేశారు.

26.3.2016న **కృతజ్ఞత కూడిక** ఉ॥ 4 గం॥ల నుండి 8 గం॥ల వరకు జయకరంగా జరిగింది. పదిహేడు మంది విశ్వాసులు సిలువ ధ్యానాలద్వారా వారు పొందిన మేళ్లు చెప్పి దేవుని మహిమపరచారు. పాల్గొన్న వారందరికీ వాగ్దానము, అల్పాహారము ఇవ్వబడింది.

**ఈస్టరు ఆరాధన** 27.3.2016 న ఉ॥ 6 గం॥ల నుండి 9 గం॥ల వరకు జయకరంగా జరిగింది.

యు.పి.ఎఫ్. పాస్టర్లు శుభములు తెలియజేశారు. రెవ.డా. జాయ్ చెరియన్ గారు **"పునరుత్థాన సందేశం"** అందించారు. విశ్వాసులు అధిక సంఖ్యలో పాల్గొని దేవుని మహిమపరచారు. అందరికీ వాగ్దానాలు యివ్వబడ్డాయి.

ఈస్టరు సాయంకాల ఆరాధన సా॥ 5 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు ఉస్మానియా గార్డెన్ లో ఎంతో జయకరంగా జరిగింది. రెవ. జోసఫ్ కిషోర్ గారు "పునరుత్థానములో సమృద్ధి జీవం" అనే అంశముపై వాక్యము బోధించారు. పాల్గొన్నవారందరూ దేవుని మహిమపరచి దీవెనలు పొందారు. కార్యక్రమాలన్నీ జయకరంగా జరిగించిన దేవునికి సమస్త ఘనత మహిమ చెల్లును గాక!

**UPF Ph. 040-27624030, 27624031**

## దయచేసి గమనించండి

"యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్" పరిచర్యలకు మీరు పంపదలచిన విరాళాలను బ్యాంకు ద్వారా మాకు పంపగలరు. మీరు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని దేవుని సేవలో తోడ్పడగలరు.

బ్యాంకు మరియు ఖాతా వివరాలు :

**United Peoples Fellowship, Current a/c no. 133911100000946 Andhra Bank, Ramnagar.**

**IFSC Code ANDB0001339** **ఐ.ఎఫ్.ఎస్.సి. కోడ్ ANDB0001339**

ఆన్‌లైన్ ద్వారా విరాళము పంపేవారు పంపిన తేది, పూర్తి పేరు, చిరునామా, ఫోన్ నెంబర్ తెలియపరచగలరు.

# దేవుని వెయ్యి ఆదేశములు

ధారావాహిక

## 96. "ఎవనిని బాధపెట్టకయు, ఎవని మీదను అపనింద వేయకయు, మీ జీతములతో తృప్తిపొందియుండుడి."

- లూకా 3:14

బాప్తిస్మమిచ్చు యోహాను సైనికులతో ఈ ఆదేశమును చెబుతున్నాడు. ఇప్పటి సైనికులు పోలీస్‌వారే. యూనిఫామ్‌లో ఉంటారు. వారు చేసే లాఠీఛార్జి దృశ్యమును టి.వి.లో చూపిస్తుంటారు. నేను ఎప్పటికీ ఆ దృశ్యమును మర్చిపోను. కొన్నిసార్లు రోడ్డుమీద వెళ్తున్న అమాయకుల వీపు పగులగొట్టి, ఎముకలు విరగగొట్టి బాధిస్తారు. పెద్ద నాయకులమని దొరికినవారిని పట్టుకొని ఏమీ ఆలోచించకుండ కొడతారు. తల్లిదండ్రులు పిల్లలను ఎంతకష్టపడి పెంచి చదివించారో అమాయకంగా పోలీస్‌వారి ఉరిలో పడతారు. ఒక పోలీస్ మోటర్‌సైకిల్‌పై వెళ్తున్న 22 సంవత్సరాల యౌవనబిడ్డకు హెల్మెట్ లేదని లాఠీ విసిరాడట. అది అతని కంటికి తగిలి కన్నుపోయింది. ఎంత భయంకరము! అధికారము ఉందని ఇలా చలాయిస్తారా? ఒక సంఘటనలో 55 మందిని పోలీసులు చంపివేశారు. ఇతరులను బాధపెట్టడానికి, ఒక హద్దు ఉంది. ఎవరినీ బాధపెట్టొద్దు. ఇతరులమీద అపనింద వేయొద్దు. నాకొక అలవాటు. నాకు మనసులో ఎవరిమీదైనా ఆయాసము ఉంటే వెంటనే పిలిచి అడుగుతాను. ఏదైనా సూటిగా చెబుతాను. శిక్షార్థమైన గద్దింపులు జీవమార్గములోకి నడిపిస్తాయి. కాపరిగా నేను వారిని గద్దించి సరిచేయాలి. అప్పుడు ఆ బిడ్డ సరిచేసికొని గొప్ప సాక్షిగా నిలబడుతుంది. నీవేదైనా తోటి విశ్వాసితో చెప్పాలంటే నేరుగా వెళ్లి చెప్పాలి. అతిగా బాధించవద్దు. డాక్టర్స్ చంపడానికి మనకు సర్జరీ చేయరు. ఆపరేషన్ చేసేది బ్రతికించడానికే. కావున గద్దింపుకూడ ప్రేమ, కరుణ, కనికరముతో ఉండాలి. గద్దించినా వెంటనే దగ్గరికి తీసికోవాలి. వారిని దేవునికి దూరం చేయడానికి కాదు, దేవునికి దగ్గరగా నడిపించాలి. నీ జీవితంలో ఎవరినీ బాధపెట్టొద్దు. బాధపెట్టే పరిస్థితి ఉన్నా, మేలుకొరకే ఉండాలి. దేవుని ప్రేమతో గద్దించాలి. నీవు ఒకర్ని బాధపెడితే వారి కన్నీరు, దుఃఖము నీమీద ప్రభావము చూపుతుంది. అది మన మార్గమునకు అడ్డుగా త్రోవ కనబడకుండ చేస్తుంది. దాన్ని దేవుడు ఇష్టపడడు. నీకు ఎవరైనా తప్పుచేస్తున్నారని తెలిస్తే నిజం తెలిసికో. ఒకరి వశంగా విని న్యాయము తీర్చొద్దు. నీవు తీర్పులోనికి రావాలన్నా, తీర్పు తీర్చాలన్నా రెండు వైపుల వినాలి. ఎవరికీ తీర్పు తీర్చొద్దని యేసుప్రభువు చెప్పాడు. గృహంలో, సంఘంలో క్రమం తప్పితే సరిచేయాలి. ఇంట్లో కుమారుడు మాట వినకుంటే తల్లి జ్ఞానము కలిగి తన నోరు తెరచి కృపగల ఉపదేశము ఇవ్వాలి. వారిని ప్రేమించి సరిదిద్దాలి. బుజ్జగించి చెప్పాలి. కొన్ని కుటుంబాల్లో తల్లిదండ్రులు పిల్లలను కోపమునకు రేపుతారు. దానివలన ఇంట్లో వాతావరణమంతా భయంకరమైపోతుంది. **'తండ్రులారా! మీ పిల్లలకు కోపము పుట్టించకుడి'** అని వాక్యము సెలవిస్తుంది. ఒక తల్లి నా దగ్గరికి వచ్చి నా పిల్లలను కష్టపడి పెంచాను. ఇద్దరు అన్నదమ్ములు రోడ్డుమీద కొట్టుకుంటున్నారు. చెడ్డ బూతులు మాట్లాడుతున్నారు అని చెప్పింది. ఇలాంటివి మాట్లాడకుండా దేవుని జ్ఞానము అడగాలి.

**"ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా, నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను దీనమనస్సు గలవాడను గనుక మీమీద నాకాడి ఎత్తికొని నాయొద్ద నేర్చుకొనుడి; అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును. ఏలయనగా నా కాడి సుళువుగాను నా భారము తేలికగాను ఉన్నవి."**

- మత్తయి 11:28-30

దేవునియొద్దకు వస్తే విశ్రాంతినిస్తాడు. గ్రామాల్లో కాడికి కట్టిన రెండు ఎద్దుల్లో ఒకటి చాలా బలమైనది మరొకటి ఊరికే ప్రక్కనుంటుందట. కాడి మోసేది బలమైన ఎద్దు. బరువంతా బలమైన ఎద్దు మీదే ఉంటుంది. చూసేవారికి రెండూ మోస్తున్నట్టు కనబడుతుందట. కాని బలమైన ఎద్దే మొత్తం కాడిని మోస్తుందట. అలా ప్రభువుతో మనము నడిస్తే మన బరువు తేలికైపోతుంది, కాడి సుళువైపోతుంది. మన భారమంతా ఆయనే మోస్తాడు. మనము ప్రార్థిస్తున్నామంటే మన భారము ఆయనమీదికి మారుస్తున్నామని అర్థము. నీకు ఒకరిద్వారా బాధకలిగితే ప్రభువు సన్నిధిలో పెట్టి ప్రార్థన చెయ్యి. ఎవరిమీద నిందవేయొద్దు. ఎవరి పేరు పాడు చెయ్యొద్దు. కొందరు చాలా సునాయసంగా ఇతరుల పేరు పాడుచేస్తారు. దానివలన వారికి కీడు వస్తుంది. ఒకరికి మంచిపేరుంటే ఎందుకు వారిని అపకీర్తిపాలు చేస్తావు? అది తప్పు. ఆయన రోషముగల దేవుడు. వారి భక్తి జీవితము నీకు తెలియదు. వారు మొఱ్ఱపెట్టుకుంటే ఆకాశమునుండి అగ్ని దిగివస్తుంది. జాగ్రత్తగా ఉండాలి. నీకు తెలియని కార్యాల్లో నీవు పాలుపొందొద్దు. భక్తుడైన దావీదు నా బుద్ధికి మించిన సంగతులయందు నేను అభ్యాసము చేయను. నాకు అందని వాటియందు ఆశపడను. నేను చనుపాలు విడిచిన చంటిబిడ్డ తల్లియొద్ద ఉన్నట్లు నా దేవుడైన యెహోవామీద ఆశపెట్టుకుంటాను అని అంటున్నాడు.

మీ జీతములతో తృప్తిపొందియుండాలి. ఈనాడు యౌవనస్థుల కుటుంబాల్లో భార్యా భర్తలకు నెమ్మది లేదు. క్రొత్తగా పెళ్లైన వారైనా, కొన్ని సంవత్సరాల కాపురము చేసినవారికైనా జీవితాల్లో తృప్తిలేదు. భార్య భర్తతో మీ నాయన ఏం సంపాయించాడు? ఏం పెట్టి పోయాడు! అని అంటుంటారు. దౌర్భాగ్యము గురించి ఏడ్చుటవలన మూడులు నశించిపోతారు. వారి కుటుంబాల్లో ఎప్పుడూ నెమ్మది, సమాధానం ఉండదు. దేవుడు వారిని దీవించడు. వారు దేవునితట్టు తిరుగక వాగ్వాదము, నోటిమాటలతో ఇతరులను గాయపరుస్తూ, నిందలు వేస్తూ, బాధపెడుతూ ఉంటారు. వారు దేవుడిచ్చిన దానితో సంతృప్తిగా జీవిస్తే దేవుడు గగనము చీల్చుకొని వారి మధ్యకు వచ్చేస్తాడు. దేవుని సన్నిధి దిగివస్తుంది. వారికే కొదువ ఉండదు. దేవుడు వారిని విస్తారంగా ఆశీర్వదిస్తాడు. జీతములతో తృప్తిపొంది ఉండాలని కొందరు దశమభాగము ఇవ్వకుండా తృప్తిగా ఉంటారు. దేవుడు నీకు ఇచ్చిన దాంట్లో నీ కుటుంబముకొరకే కాదు, దైవకార్యాలకొరకు శ్రద్ధ ఉండాలి. దేవుని కార్యాలు శ్రద్ధగా చేసేవారు ఐశ్వర్యవంతులుగా మారిపోతారు. ఆయన కార్యము అశ్రద్ధగా చేస్తే శాపం వస్తుంది. కావున నీకు ఏ కలహం వద్దు. దేవుడిచ్చిన దాంతో తృప్తిగా ఉండాలి. దాంట్లోనుండి దైవకార్యములకు సహాయము చేయాలి.

## 97. "మీమాట అవునంటే అవును, కాదంటే కాదు అని యుండవలెను."

- మత్తయి 5:37

ఇది దేవుని బిడ్డలు పాటించాల్సిన గొప్ప ఆదేశము. నీ మాట అవునంటే అవును కాదంటే కాదని ఉండాలి. వాటికి మించినది దుష్టునినుండి పుట్టునది. కొందరు అవునంటే కాదంటారు. కాదంటే అవునంటారు. మేము గంటలో వస్తామంటారు, రానేరారు. కొందరికి

ఫోన్ చేస్తే కొద్ది సేపట్లో నేను నీకు చేస్తానంటారు. అదంతా వట్టి అబద్ధము. మరల తిరిగి పిలవనే పిలవరు. మిమ్మల్ని తిరస్కరించడానికి అలా మాట్లాడుతారు. మోసపోకుడి దేవుడు వెక్కిరింపబడడు. మనుష్యులు ఏది విత్తుతారో అదే పంటను కోస్తారు అని యేసు ప్రభువు చెప్పాడు. **"మరియు -నీవు అప్రమాణము చేయక నీ ప్రమాణములను ప్రభువునకు చెల్లింపవలెనని పూర్వికులతో చెప్పబడిన మాట మీరు విన్నారు గదా, నేను మీతో చెప్పునదేమనగా - ఎంతమాత్రము ఒట్టుపెట్టుకొనవద్దు; ఆకాశము తోడన వద్దు; అది దేవుని సింహాసనము, భూమి తోడన వద్దు, అది ఆయన పాదపీఠము, యెరూషలేముతోడన వద్దు; అది మహారాజు పట్టణము. నీ తలతోడని ఒట్టుపెట్టుకొనవద్దు, నీవు ఒక వెండ్రుకనైనను తెలుపుగా గాని నలుపుగా గాని చేయలేవు."** - మత్తయి 5:33-36. ఆకాశము, భూమి, తల, అమ్మ, అయ్య, బిడ్డల తోడని ఒట్టుపెట్టి చెబుతుంటారు. కొందరు పరిశుద్ధ గ్రంథము తోడని చెబుతారు. అది తప్పు. పరిశుద్ధ గ్రంథము చదివి దాని ప్రకారము జీవించాలి. నీ నోటిమాట గంభీరంగా ఉండాలి. ఒక్కోమాట తూచి చెప్పాలి. వ్యర్థంగా మాట్లాడవద్దు. ఎవరికైనా అచ్చి ఉంటే రేపు ఇస్తానని చెప్పి ఆ సమయానికి ఏవో సాకులు, అబద్ధం మీద అబద్ధం చెబుతుంటారు. వాయిదా వేస్తారు. మనము దేవుని బిడ్డలము. ఆయన వాక్యము సత్యము. అబద్ధాలు మనకు తగవు. అది నీకు కీడు తీసికొని వస్తుంది.

**"నా సహోదరులారా, ముఖ్యమైన సంగతి ఏదనగా, ఆకాశము తోడనిగాని భూమితోడనిగాని మరి దేని తోడనిగాని ఒట్టుపెట్టుకొనక, మీరు తీర్పుపాలు కాకుండునట్లు అవునంటే అవును కాదంటే కాదు అని ఉండవలెను."** - యాకోబు 5:12

కొందరు పెళ్లి ఆహ్వాన పత్రిక తీసికొచ్చి అమ్మా! మీరు తప్పకుండా రావాలి. మీరు లేకుంటే ఈ పెళ్లి జరగనే జరగదు అంటారు. అవన్నీ వట్టిమాటలు. నేను లేకున్నా ఆ పెళ్లి జరుగుతుందని నాకు తెలుసు. నేను మాత్రం స్పష్టంగా చెబుతాను. వస్తానంటే తప్పకుండా వెళ్తాను. ఆశపెట్టి వెళ్లకుండా వారిని గాయపర్చడం దైవచిత్తం కాదు. బయట ప్రపంచంలో కూడా ఇలాగే ఖచ్చితంగా చెప్పాలి. సత్యము పాటించేవారికి ఇది సాధ్యము. అబద్ధికులకు అసాధ్యము. అబద్ధికులకు అబద్ధాలు అలవాటే. వారు లేనిమాటలను చెబుతూనే ఉంటారు. ఎవరైనా మిమ్మల్ని సిస్టర్, మా కొరకు ప్రార్థిస్తున్నారా? అంటే నిజం చెప్పాలి. చేయకుంటే చేయట్లేదండి, ఇప్పటినుండి తప్పక చేస్తాను అని చెప్పాలి. దానికి కొందరు మిమ్మల్ని జ్ఞాపకం చేసికొనని దినమే లేదు అని వట్టి మాటలు చెబుతారు. ఉన్న మాట చెప్పాలి. దేవుడు మనల్ని చూస్తున్నాడు. నిన్ను ఎవరైనా నా కొరకు ప్రార్థిస్తున్నారా? అంటే నిజంగా ప్రార్థిస్తే ప్రార్థిస్తున్నానని చెప్పు. అది నిజమైతే నీకు గొప్ప ఫలం ఉంటుంది. అబద్ధానికి ఫలము లేదు. ఒకవేళ వారిని సంతోషపెట్టాలని అసలు మరచిపోతే గదా! జ్ఞాపకము చేసికోవడానికి అంటే ఎల్లవేళల వారి మదిలో మనమే ఉన్నట్లు. అంతా వట్టిదే. నిజమయితే ఖచ్చితంగా చెప్పండి. లేనిమాటలు చెప్పొద్దు. దైవభయం ఉండాలి. కొందరు వట్టి వాగ్దానాలు చేస్తుంటారు. అలాంటివి ఎం.ఎల్.ఏ., ఎం.పి.లు ఎన్నో చేస్తుంటారు. ఎన్నికల సమయంలో కరెంట్ తెప్పించి వీధి అంతా వెలిగిస్తా అంటారు. అంతా వట్టిదే. ఉచిత బియ్యం అంటారు. తర్వాత పత్తా, జాడా ఉండదు. మనం దేవుని బిడ్డలము. దేవుని రాజ్యవారసులము. సత్యవంతుడైన దేవుని మనము అనుసరిస్తున్నాము. అందుకు మీ మాట అవునంటే అవునని ఉండాలి. కొన్నిసార్లు పిల్లలు అమ్మా! బండి కావాలి అని అడిగితే కొనిస్తా అని ఎక్కడినుండి కొనియ్యాలి అని లోపల అనుకుంటారు. పిల్లలతో కూడ అలా చెప్పొద్దు. ఇంటి ఖర్చులు వారికేమి తెలుసు. బిడ్డా! మనకిది కుదరదు. ఇప్పుడు మనకది సాధ్యము కాదని యథార్థంగా చెప్పాలి. వారికి చక్కగా అర్థము అయేలా చెప్పి కోపము రాకుండా ప్రార్థన చేయాలి. కాని రేపు, ఎల్లుండి, అప్పుడు, ఇప్పుడు అని ఆశ పెట్టొద్దు. వట్టి మాటలు కట్టిపడేయాలి. అవునంటే అవును, కాదంటే కాదని చెప్పాలి.

## 98. "మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి."

- మత్తయి 5:44

ఎవర్నైనా హింసిస్తుంటే వారి నోటినుండి శాపవచనాలే వస్తాయి. ఎవరైనా నిన్ను కొట్టగానే దేవుడు నిన్ను దీవించును గాక అంటావా? బలముంటే వెంటనే ఇంకొకటి కొట్టడమే మానవబుద్ధి. దీన్ని అధిగమించడానికి పరిశుద్ధాత్మ శక్తి పొందాలి. మీరు మద్యముతో మత్తులైయుండక ఆత్మపూర్ణులై ఉండాలని భక్తుడు చెబుతున్నాడు. ఒక గ్లాస్ నిండ అమృతము ఉంటే ఒలికినప్పుడు అమృతమే దానినుండి బయటకు వస్తుంది. పాలుంటే పాలు, తేనె ఉంటే తేనె, విషముంటే విషమే బయట పడుతుంది. విశ్వాసులు దీనికి వ్యతిరేకంగా ఉన్నారు. మా హృదయమునిండా విశ్వాసముంది, మేము ఆదిమ పెంతెకొస్తు సంఘస్థులము, మా తాత ముత్తాతలు భాషల్లో మాట్లాడేవారు, మేము కూడా ఆత్మపూర్ణులము, భక్తులము అని చెబుతారు. వారినెవరైనా ఒకటి కొట్టినా, ఏదైనా మాటన్నా వెంటనే నోటినుండి చెడ్డమాటలు వస్తాయి. ఆత్మపూర్ణులైతే వారి నోటినుండి ద్వేషము రాకూడదు. హృదయం నిండా ప్రేముంటే తిట్టినా, కొట్టినా ప్రేమే రావాలి. ప్రార్థన, పరిశుద్ధాత్మ, అభిషేకము, దేవుని ప్రేమతో ఇది సాధ్యము. అవి లేకుంటే అసాధ్యమే. నిన్ను కొట్టినవారిని, తిట్టినవారిని ప్రేమించాలి. నిన్ను హింసించిన వారికొరకు ప్రార్థన చేయాలి. హింసించినవారిని దీవించాలి గాని శపింపవద్దు అవి పాటించకుంటే సాతానుడు నవ్వుతాడు. సాతానుకు మనము వేళాకోళము అయిపోతాము.

ఎవర్నైనా కత్తితో పొడిచి చంపడమే హింసకాదు. అంతకన్నా ఘాటుగా నాలుకతో ఎన్నో గాయాలు చేస్తుంటారు. **"నా ప్రాణము సింహములమధ్య నున్నది. కోపోద్రేకుల మధ్యను నేను పండుకొనుచున్నాను. వారి దంతములు శూలములు అవి అంబులు. వారి నాలుక వాడిగల కత్తి."** - కీర్తన 57:4. ఒక మాటంటే ఆరడుగుల ఎత్తున్న మనిషైనా క్రిందపడిపోతాడు. మాటచేతగాని, క్రియచేతగాని, ప్రవర్తనచేతగాని ఎవరైనా మనల్ని బాధించినప్పుడు, హింసించినప్పుడు వారికొరకు ప్రార్థించాలని యేసు ప్రభువు చెప్పాడు. దేవుని మాటలు ఔషధము వంటివి. హింసించేవారికొరకు ప్రార్థించకుండ వారి పేరు, అడ్రస్, వృత్తి, కుటుంబ సభ్యుల వివరాలు, వారు చేసే పనులన్ని నీ మనసులో ఉంటే నీకు నిద్రపట్టదు. అస్తమానం దైవధ్యానమునకు బదులు శత్రుధ్యానమే ఉంటుంది. ఎప్పుడూ వారి గురించే ఆలోచిస్తుంటావు. శపిస్తావు, అసౌకర్యంగా ఉంటుంది. బి.పి., షుగర్ పెరుగుతుంది. ఎన్నెన్నో సమస్యలు ఎదురౌతాయి. అందుకే హింసించేవారి కొరకు ప్రార్థించాలి. **"నేను మీతో చెప్పునదేమనగా, మీరు పరలోకమందున్న మీ తండ్రికి కుమారులై యుండునట్లు మీ శత్రువులను ప్రేమించుడి. మిమ్మును హింసించు వారికొరకు ప్రార్థన చేయుడి. ఆయన చెడ్డవారిమీదను మంచివారి మీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతులమీదను, అనీతిమంతులమీదను వర్షము కురిపించుచున్నాడు. మీరు మిమ్మును ప్రేమించువారినే ప్రేమించినయెడల మీకేమి ఫలము కలుగును? సుంకరులును ఆలాగు చేయుచున్నారు గదా? మీ సహోదరులకు మాత్రము వందనము చేసినయెడల మీరు ఎక్కువ**

**చేయుచున్నదేమి? అన్యజనులును అలాగు చేయుచున్నారు గదా. మీ పరలోకపు తండ్రి పరిపూర్ణుడు గనుక మీరును పరిపూర్ణులుగా ఉండెదరు."**
- మత్తయి 5:44-48

హింస నానారకాలుగా ఉంటుంది. భర్త పెట్టే హింస, పిల్లలు పెట్టే హింస; భార్యపెట్టే హింస, వేధింపులు; ఇరుగుపొరుగు, తోటి ఉద్యోగస్తుల హింస, పై అధికారులు పెట్టే హింస అన్నీ అనుభవించినవారిమే గదా! అన్నీ మనకు తెలుసు. వీటన్నిటి కొరకు ప్రార్థించాలని ప్రభువు చెబుతున్నాడు. ప్రార్థన చేయి. దేవుడే పగతీర్చుకుంటాడు. నీ పక్షమున ఆయనే వ్యాజ్యెమాడుతాడు. నీపై ఆయన కనికరమును కుమ్మరిస్తాడు.

**"కనికరము చూపనివాడు కనికరములేని తీర్పుపొందును; కనికరము తీర్పును మించి అతిశయపడును."** - యాకోబు 2:13

నీవు ఎల్లప్పుడు ఇతరులకు కనికరము చూపాలి. నిన్ను హింసించే వారిపట్ల నీవు కనికరము కలిగి ఉంటే దేవుడు దాన్ని చూసి నీపై కనికరము చూపిస్తాడు. కనికరమును విత్తితే కనికరమనే పంట కోస్తావు. కాకర విత్తనాలు విత్తి సొరకాయ కావాలంటే వస్తుందా? ఏది విత్తితే అదే వస్తుంది. నీవు కఠినంగా ఉండి కఠినత్వమును విత్తితే కఠినత్వమనే పంట కోస్తావు. అది కూడా ఒక్కటి విత్తితే గుత్తులు గుత్తులుగా కోస్తావు. విత్తినదాని కన్నా కోసేది ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మంచిదానిని విత్తితే సమృద్ధిగా ధారాళంగా మంచిని కోస్తావు. నీ శత్రువులకు కనికరము చూపితే ఒక రోజున నిన్ను తృణీకరించినవారందరు వచ్చి నీ పాదములమీద పడుతారు. వారు వచ్చి నీకు నమస్కారము చేస్తారు. ప్రతికారము చేయడము దేవుని వశము. వారు నిన్ను క్షమాపణ వేడే రోజు నీకు తప్పక వస్తుంది.

## 99. "మనుష్యులకు కనబడవలెనని వారియెదుట మీ నీతికార్యము చేయకుండ జాగ్రత్తపడుడి."

- మత్తయి 6:1

మనుష్యులయెదుట నీ నీతికార్యము చేయకుండ జాగ్రత్త పడాలి.

**"మనుష్యులకు కనబడవలెనని వారియెదుట మీ నీతికార్యము చేయకుండ జాగ్రత్తపడుడి; లేనియెడల పరలోకమందున్న మీ తండ్రియొద్ద మీరు ఫలము పొందరు. కావున నీవు ధర్మము చేయునప్పుడు, మనుష్యులవలన ఘనత నొందవలెనని, వేషధారులు సమాజ మందిరములలోను, వీధులలోను చేయులాగున నీ ముందర బూర ఊదింపవద్దు; వారు తమ ఫలము పొందియున్నారని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. నీవైతే ధర్మము చేయునప్పుడు, నీ ధర్మము రహస్యముగానుండు నిమిత్తము నీ కుడిచెయ్యి చేయునది నీ యెడమచేతికి తెలియకయుండవలెను. అట్లయితే రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతిఫలమిచ్చును."** - మత్తయి 6:1-4

ఈ కార్యాలు చేసి దేవుని దృష్టికి మనము అంగీకరించబడాలి. యేసు ప్రభువు స్వయంగా పలికిన మాటలివి. నీవు మంచి కార్యము చేస్తున్నప్పుడు మనుష్యులు నిన్ను పొగడుతారు కాని నేను దేవునికి భయపడి దేవుని ప్రేమించి ఈ సత్కార్యాన్ని చేస్తున్నాను అని నీ హృదయంలో నీకొక గొప్ప నిర్ధారణ ఉండాలి. మనుష్యులు చూచి నిన్ను ప్రశంసించాలి. 'శభాష్! అనడానికి కాదు. దేవుని వాక్యమును నీవు నెరవేరుస్తున్నట్లైతే ప్రతిఫలము దేవునియొద్దనుండి వస్తుంది. మనుష్యులు నిన్ను కొనియాడితే నీకు శ్రమ. మనుష్యులు కేవలము నీవు చేసే కార్యాలను చూస్తారు. కాని నీ ఉద్దేశమేమిటో ఆయన చూస్తాడు. ఆత్మల భారంతో చేస్తున్నావా? లేకుంటే ఎవరూ చేయలేని కార్యము చేస్తున్నానని లోకానికి చూపించడానికా? అని త్రాసులో తూచి చూస్తాడు. కావున మనం దైవకార్యము, ఇంటి కార్యము, ఏ కార్యము చేసినా ప్రభువునకు చేసినట్టే చేయాలి. ఒకరు మనల్ని పొగడాలని చెయ్యొద్దు. నీ కర్తవ్యం నీవు నెరవేరిస్తే ఫలము దేవుడే ఇస్తాడు. రహస్యమందు చూచు నీ తండ్రి నీకు ప్రతిఫలము ఇస్తాడు.

కొందరు తల్లులు ఎప్పుడు చూచినా ఇన్ని సంవత్సరములనుండి కష్టపడుతున్నాను అని ఏడుస్తుంటారు. భార్యగా, తల్లిగా కష్టపడాలి. నీ ధర్మం నీవు చేయాలి. దేవుడు నిన్ను చూస్తున్నాడు. నీ శ్రమకు తగిన ఫలం ఇస్తాడు. నీ నీతిని మిట్టమధ్యాహ్నమువలె వెల్లడి చేస్తాడు. దానిని నీవు ఇతరులకు చాటించే అవసరము లేదు. నీ కష్టమును దేవుడు ఎప్పుడో చూశాడు. కొందరు పురుషులు భార్యా పిల్లలకు ఇంత చేశాను అని సణుగుతారు. నీవు చేసింది ఇతరులకు ప్రకటించే అవసరము లేదు. దానికి తగిన ప్రతిఫలము దేవుడిస్తాడు. పేదలకు, బీదలకు అన్నదానము చేసినప్పుడు ఏదైనా మంచి కార్యము చేసినప్పుడు నేను ఇంత చేశాను. అంత చేశాను అని చాటించనవసరం లేదు. పేదలను, బీదలను ప్రేమించాలి అనే దేవుని నియమాలను పాటిస్తున్నావు. ఉత్తర దిక్కున ఉండే గొప్ప దేవుడు. ఆయన దగ్గరినుండే తీర్పు వస్తుంది. కనుక ఆయనకు సమస్తము అప్పగించుకోవాలి. ఆయనే తీర్పు తీరుస్తాడు.

ఏదైనా మంచి కార్యము చేసినప్పుడు నేనే చేశాను, మేమే వారిని ఉద్ధరించాము అని నలుగురికి చెప్పే అవసరము లేదు. ఒకసారి ఒకాయన కారులో వెళ్తున్నాడు. ఇంకొకతను నాతో సిస్టర్, ఇప్పుడు అతను కారులో వెళ్తున్నాడు. కొన్ని సంవత్సరాల క్రితము అతనికి పనికిరాని సైకిల్ ఉండేది. నా సైకిల్ అడుక్కొని త్రొక్కేవాడు. చూడండి, కారులో తిరుగుతున్నాడు అని చెబుతున్నాడు. అతనికి ఈ గుణము ఉన్నందుకు దేవుడు అతనికి కారు ఇచ్చాడు, ఇతనికి అదే సైకిల్ ఉంది. అలా చేస్తే మీరు ఎదగరు, వర్ధిల్లరు, వృద్ధిపొందించేవాడు దేవుడే. కావున మొదట నీ స్వభావం, తీరు మార్చుకోవాలి. అప్పుడే నీ ప్రార్థనలో శక్తి ఉంటుంది. ప్రార్థన శక్తి ఎలా వస్తుంది.? అందరూ ప్రార్థిస్తున్నారు కాని కొందరి ప్రార్థనకే త్వరగా జవాబు వస్తుంది. దేవుడు వెంట వెంటనే వారి ప్రార్థనకు జవాబిస్తున్నాడు. ఎందుకంటే వారి ప్రవర్తన, ప్రార్థన దేవుని దృష్టిలో యథార్థంగా ఉంటుంది. యథార్థవంతుల ప్రార్థన ఆయనకు ఆనందకరము. పాపులు, దేవునికి దూరంగా ఉండేవారు మొఱ్ఱపెడితే ఆయనకు అసహ్యము. వాక్యము విననొల్లనివారు ప్రార్థిస్తే దేవునికి హేయమని వాక్యంలో ఉంది. వారు ప్రార్థిస్తే దేవుడు ముఖం త్రిప్పుకుంటాడు. వారు దేవుడు చెబితే వినరు అలా అయితే వారి ప్రార్థన ఎలా అంగీకరింపబడుతుంది? దేవుని నియమాలు పాటించకుండా ప్రార్థిస్తే ఆ ప్రార్థన వినకుండా దేవుడు తన చెవులు మూసుకుంటాడు, చూడకుండా కన్నులను కప్పుకుంటాడట. కావున మనుష్యులకు కనబడునట్లు ఏ కార్యము చెయ్యొద్దు. అలా చేస్తే నీవు చేసిన కార్యమునకు దేవునియొద్దనుండి ఫలము అందదు. ఇక దేవుడు నీకు ఫలం ఇస్తాడని ఎదురుచూడొద్దు. మనుష్యులు నాలుగు మాటలతో కొనియాడుతారు. అదే నీ ఫలము. నీకు ప్రతిఫలము దేవునియొద్దనుండి కావాలంటే నీ కుడిచేత చేసిన కార్యాలన్నీ ఎడమచేతికి తెలియనవసరం లేదు. కావున మనం ఉద్యోగస్థలంలోగాని, కుటుంబంలోగాని ఏ ప్రయాసము పడొద్దు. ఆయనే ఫలం ఇస్తాడు కాబట్టి ప్రభువుకు చేసినట్టు మీ కార్యాలు చేయాలి.

- సశేషం

# దేవుడు చేసిన అద్భుతకార్యములు

**1. శృతి, తార్నాక:** నేను 2015, మే నెలలో యు.పి.ఎఫ్. సంఘానికి వచ్చాను. ఇక్కడికి వచ్చి ఉద్యోగంకొరకు ప్రార్థన చేసికున్నాను. దేవుడు నన్ను కనికరించి నా మనవి విని రెండు నెలల్లోనే మంచి కార్పొరేట్ కంపెనీలో ఉద్యోగం అనుగ్రహించాడు. దేవుడు చేసిన గొప్ప అద్భుతకార్యముకై దేవునికి కృతజ్ఞతలు. అమ్మగారికి వందనములు.

**2. రూత్ షర్లీ, దిల్‌షుక్‌నగర్**: 31.12.2015న మా నాన్నకి తీవ్రమైన గుండెనొప్పి వచ్చి స్పృహ కోల్పోయాడు. రాత్రంతా నొప్పితో బాధపడ్డాడు. దేవుడు స్వస్థపరుస్తాడు అనే విశ్వాసంతో మోకాళ్లపై ఉండి ప్రార్థన చేశాను. ఉదయాన్నే యశోద హాస్పిటల్‌కి తీసికెళ్తే, ఈ.సి.జి. ఆంజియోగ్రామ్ చేసి గుండెలో పూడికలు ఉన్నాయి. ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలి అన్నారు.

హాస్పిటల్లో ఉన్నప్పుడు టి.వి. పెడితే అమ్మగారి వర్తమానంద్వారా దేవుడు మాట్లాడాడు. ఆ వర్తమానంలో అమ్మగారు **"నీవు కన్నీళ్లు విడుచుట చూచితిని; నీ ప్రార్థన నేనంగీకరించియున్నాను నేను నిన్ను బాగుచేసెదను."** – 2 రాజులు 20:5 అనే వాగ్దానమిచ్చారు. ఎటువంటి ఆపరేషన్ కాకుండా దేవుడు మా నాన్నని స్వస్థపరుస్తాడని విశ్వసించాను. ప్రస్తుతం మా నాన్న పరిస్థితి బాగుంది. మా నాన్నకి ఎటువంటి గుండెపోటు రాకుండా దేవుడు స్వస్థపరచాడు. దేవుడు మాయెడల చూపిన కృపనుబట్టి దేవునికి స్తోత్రములు. అమ్మగారికి మా నిండు వందనములు.

**3. పుష్ప:** నేను యు.పి.ఎఫ్.కి వచ్చాక ఆత్మీయంగా చాలా ఎదిగాను. మాకు రెండు ఎకరాల బీడు భూమి ఉంది. దాన్ని సాగుచేయలేక ఇరవై సంవత్సరాలుగా అలాగే ఉంచాము. దాన్ని అమ్మాలనుకుంటే ముప్పైవేల రూపాయలకే కొంటామంటున్నారు. యు.పి.ఎఫ్.లో దాని విషయమై ప్రార్థన విన్నపం ఇచ్చాము. మాకూ, దాన్ని కొన్నవాళ్లకూ లాభం కలగాలని ప్రార్థించాము. దేవుడు అద్భుతకార్యం చేశాడు. ప్రభుత్వం అక్కడ కరెంటు ఆఫీసు కడతామన్నారు. ఆ స్థలం మూడు లక్షల రూపాయలకు అమ్ముడై మాకున్న అప్పులుకూడా తీరిపోయాయి.

నాకు చాలా రోజులుగా ఉద్యోగంలో ప్రమోషన్ రావడం లేదు. నాకన్నా వెనుక వచ్చిన వాళ్లకి ప్రమోషన్లు వస్తున్నాయి. నేను దేవునియొద్ద గోజాడాను. చివరిగా అమ్మగారి దగ్గరికి వచ్చి ప్రార్థన చేయించుకున్నాను. అమ్మగారు ప్రార్థించిన తర్వాత రోజే మా అధికారి నన్ను పిలిచి నీకు ప్రమోషన్ నిర్ధారణ అయిందన్నారు. దేవునికి స్తోత్రములు! ప్రార్థించిన అమ్మగారికి వందనములు.

**4. త్యాగరాజ్:** నేను క్రైస్తవుడిని, నా భార్య అన్యస్త్రీ. 24.10.2015న మెదక్ చర్చిలో మేము వివాహం చేసికున్నాము. మాది ప్రేమ వివాహం. నా భార్య మంచి కుటుంబ నేపథ్యంనుండి వచ్చింది.

నేను 2002వ సంవత్సరంనుండి యు.పి.ఎఫ్.లో మోకరించి ప్రార్థించాను. దేవుడు మంచి భార్యని బహుమతిగా ఇచ్చాడు. అమ్మగారు కూడా నీవు మందిరంలో మోకరించి ప్రార్థించావు గనుక దేవుడు నీకు మంచి భార్యనిచ్చాడు భార్యని చక్కగా చూసుకో అని చెప్పారు. నా భార్య తనకు పిల్లలు పుడతారో లేదో అని భయపడుతుంది. కారణం ఆమె తన తల్లిదండ్రులకు వివాహమైన ఇరవై సంవత్సరాలకి పుట్టింది. ఆమె ఏకైక కుమార్తె. నా భార్య అనారోగ్యంతో బాధపడ్డప్పుడు దేవుడు అమ్మగారి ప్రార్థనద్వారా ఆరోగ్యమిచ్చాడు. దేవుడు మాకు సంతానము అనుగ్రహిస్తాడని చెప్పి ఉస్మానియా గార్డెన్‌లోని ఆదివారం సాయంకాల ఆరాధనకి రమ్మని అమ్మగారు ఆహ్వానించారు. మూడు వారాలు అక్కడికి వెళ్లాము. నా భార్య గర్భము దాల్చుటకు దేవుడు కృప చూపాడు. డిసెంబరు నెల 2015లో గర్భవతి అయింది. దేవునికి స్తోత్రములు! అమ్మగారికి మా నిండు వందనములు.

**5. మెర్సి, రాంనగర్:** నేను నా వయస్సు ఆరు సంవత్సరాలు ఉన్నప్పటినుండి యు.పి.ఎఫ్. సంఘానికి వస్తూ సంఘంద్వారా ఎన్నో మేళ్లు పొందాను. దేవుడు మాకు సొంత ఇంటిని ఇచ్చాడు. ఇప్పుడు నాకు మంచి ఉద్యోగంకూడా ఇచ్చాడు. అమ్మగారు నాకొరకు ప్రార్థించే ప్రతిసారీ నేను బండినడిపేటప్పుడు కాపుదల దయచేయి అని ప్రార్థించేవారు. 23.1.2016న నేను నా ద్విచక్రవాహనంపై ఉద్యోగానికి వెళ్తూ రోడ్డు దాటుతుంటే హఠాత్తుగా ఒక కారు వేగంగా వచ్చి ఢీ కొట్టబోయింది. నేను నా బండిని వేగంగా ముందుకి తీసికెళ్లాను. దేవుడు త్రుటిలో నన్ను ప్రమాదంనుండి కాపాడాడు. ఆ వేగంతో కారు నన్ను ఢీ కొట్టినట్లైతే ఘోర ప్రమాదం జరిగేది. దేవుడే నన్ను ప్రమాదంనుండి కాపాడాడు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**6. మేరి:** 2015 డిసెంబర్ నెలలో యు.పి.ఎఫ్. సంఘంద్వారా గొప్ప మేలు పొందాము. అమ్మగారి ప్రసంగములద్వారా ఆత్మీయంగా ఎదుగుతున్నాము. మాకు ఇద్దరు కుమార్తెలు, పెద్దమ్మాయికి రెండవ డెలివరీ 2015, డిసెంబర్‌లో అవుతుందని డాక్టరు చెప్పారు. 2015, అక్టోబరులో 24న నొప్పులు వస్తుంటే రెండు రోజులు హాస్పిటల్లో అడ్మిట్ చేసుకున్నారు. అప్పుడు అమ్మగారు, సంఘం మా కొరకు ప్రార్థించారు. హాస్పిటల్‌నుండి ఇంటికి పంపించారు. మరల నవంబర్‌లో నొప్పులు వస్తే రెండు రోజులు అడ్మిట్ చేసికొని ఇంటికి పంపేశారు. డిసెంబర్ 21న మళ్లీ తీవ్రమైన నొప్పులు వస్తే హాస్పిటల్‌కి తీసికెళ్లాము. మొదట నార్మల్ అయింది కాబట్టి ఇప్పుడూ నార్మల్ అవుతుందని అన్నారు. కాని 23వ తేదీన పరిస్థితి విషమంగా ఉంది, లోపల శిశువు అడ్డం తిరిగిందన్నారు.

మేము అమ్మగారికి ఫోనుచేసి చెపితే అమ్మగారు తల్లీబిడ్డా క్షేమంగా ఉండాలని ప్రార్థించారు. 23.12.2015న డాక్టర్ సిజేరియన్ చేశారు. చక్కని ఆరోగ్యకరమైన బాబు పుట్టాడు. అమ్మగారు మరియు సంఘ ప్రార్థనలద్వారా దేవుడు మాకు క్షేమ స్థితిని ఇచ్చాడు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**7. సతీష్‌కుమార్, డిఫెన్స్ కాలనీ:** మేము 2008లో బెంగుళూరునుండి హైదరాబాద్ వచ్చాము. మేము ప్రతి నెల యింటి అద్దె చెల్లించేటప్పుడు భారంగా ప్రార్థించాం. అప్పటినుండి సొంత యింటికొరకు ప్రార్థిస్తున్నాము.

2015 జనవరినుండి నేను మా అమ్మ యు.పి.ఎఫ్. సంపూర్ణ రాత్రి ప్రార్థనకు వస్తున్నాము. దేవునికి మొఱ్ఱపెట్టడంద్వారా అనేక కార్యాలు చూశాము. నేను బాల్యంనుండి భక్తిలో పెరుగుటకు దేవుడు కృపనిచ్చి యౌవనంలో తొట్రిల్లకుండా కాపాడాడు. మేము 2015, జనవరిలో ఇంటి ఋణం కోసం దరఖాస్తు చేస్తే మార్చినెలలో మంజూరయింది. మే నెలలో రిజిస్ట్రేషన్‌కూడ అయింది. ఎవ్వరి సహాయం లేకుండా కేవలం ప్రార్థనద్వారానే సొంత యింటిని కొనగలిగాము. మేము డబుల్‌బెడ్ రూము అడిగితే దేవుడు మాకు ట్రిపుల్ బెడ్ రూము డ్యూప్లెక్స్ ఇచ్చి ఇరుకులో విశాలత కలుగజేశాడు. దేవునికి స్తోత్రములు! అమ్మగారికి వందనములు.

**8. మేరి, టి.ఆర్.టి. క్వార్టర్స్:** మా చిన్నపాప మా అత్తగారితో ఊరికి వెళ్లింది. అక్కడికి వెళ్లాక హఠాత్తుగా వాంతులు విరేచనాలతో పాటు జ్వరం వచ్చింది. డాక్టర్‌కి చూపించినా తగ్గలేదు. నేనేమీ చేయలేను పెద్ద హాస్పిటల్‌కి తీసికెళ్లమన్నారు. భీమవరం తీసికెళ్లి హాస్పిటల్లో చేర్చారు. నేను యుపిఎఫ్ సంఘానికి వచ్చి పాపకి ఆరోగ్యం బాగోలేదని ప్రార్థన విన్నపం ఇచ్చాను. అమ్మగారితో చెపితే చిన్న పాపను అక్కడికి ఎందుకు పంపావని హెచ్చరించి నన్ను కూడా ఊరికి వెళ్లమని చెప్పారు. అమ్మగారు ప్రార్థన చేసి దేవుడు పాపను ప్రాణాపాయం నుండి తప్పిస్తాడని చెప్పారు. మేము ఊరికి వెళ్లాము. పాప డాక్టరు పర్యవేక్షణలో ఉంది.

దేవుని కృప, అమ్మగారు మరియు సంఘ ప్రార్థనలవలన మా పాప సంపూర్ణ స్వస్థత పొందింది. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**9. ప్రదీప, అబిడ్స్:** నేను రెండు సంవత్సరాల నుండి యు.పి.ఎఫ్. సంఘానికి వస్తున్నాను. నేను ఇక్కడికి రాకముందు అంటే మూడున్నర సంవత్సరాల క్రితం ఆటోమొబైల్ కంపెనీలో చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్‌గా (C.E.O) ఉద్యోగం చేశాను. నా అనారోగ్య కారణంగా అక్కడినుండి వచ్చేయాలని ప్రయత్నించాను. కానీ అక్కడున్న కొన్ని పరిస్థితుల వల్ల రాలేకపోయాను. అప్పటికి ఇతర బెనిఫిట్స్ కాక నా జీతం లక్ష రూపాయలు. దేవుడు సర్వశక్తిమంతుడు. ఇది కాకుంటే

ఇంకొకటి ఇస్తాడని విశ్వసించాను. మూడున్నర సంవత్సరాలుగా కుటుంబము, స్నేహితులనుండి ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నాను. వాటిని తలచుకొని దేవుడెందుకు నా జీవితంలో ఏమీ చేయలేదని క్రుంగుదలకు లోనయ్యాను. దేవునిచిత్తం కొరకు ఎదురుచూస్తున్నాను. రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడ్డాను.

ఒకసారి అమ్మగారిని కలిశాను. నేనేమీ చెప్పకపోయినా నా పరిస్థితిని గమనించి ఇక మీదట నీకు అంతా బాగుంటుంది. ఏమికాదు అని చెప్పి నాకొరకు ప్రార్థన చేశారు. తక్కువ హోదాదైనా ఫర్వాలేదని జనరల్ మేనేజర్ ఉద్యోగానికి దరఖాస్తు చేసి ఇంటర్వ్యూకి హాజరయ్యాను. అది సి.ఈ.ఓ. ఉద్యోగము. అసలు ఆ సంస్థలో ఆ హోదాగల ఉద్యోగమిస్తామని నాకు చెప్పలేదు. కాని ఎం.డి. గారు హెచ్.ఆర్.తో ఆమె ఏమడిగితే అది ఇచ్చెయ్యి అని చెప్పారట. దేవునికి స్తోత్రములు. ప్రార్థించి ధైర్యపరచిన అమ్మగారికి వందనములు.

**10. పీటర్, అడ్డగుట్ట:** నేను 2014 మార్చి నుండి యు.పి.ఎఫ్. సంపూర్ణరాత్రి ప్రార్థనకు క్రమముగా వస్తున్నాను. నేను సెంట్రింగ్ పని చేస్తాను. ప్రతిరోజూ నామములు, వాగ్దానాలు వందచొప్పున చదివి స్తుతిస్తాను. నేను పనుల్లో సంపాదనలో పడి దేవుని స్తుతించటం తగ్గించాను. మూడునెలల్లో మూడు లక్షల రూపాయలు నష్టం వచ్చింది. అప్పులవాళ్లు చుట్టుముట్టారు. దేవునికి దూరమై వెనుకబడ్డానని గ్రహించి భయపడి మళ్లీ రోజూ ఉదయమే నాలుగు గంటలకు లేచి దేవుని నామములు, వాగ్దానములు, ఆదేశములు, పిల్లల ఆశీర్వాదములు మరియు ఉదయకాల ఆశీర్వాదములు చదవటం ప్రారంభించాను. ఫలితంగా రెండు నెలల్లో అప్పులు తీరిపోయాయి. ఇప్పుడు పనులన్నీ సక్రమంగా జరుగుతున్నాయి. అంతేకాక ముందుగానే అడ్వాన్స్ ఇస్తున్నారు.

నేనొక్కడినే ఆశీర్వదింపబడితే ఎలా? ఈ విషయం ఇతరులకు తెలియజేయాలనే దైవప్రేరణ కలిగి అమ్మగారిని కలిసి నేను పొందిన మేళ్లు చెప్పి, పిల్లలు ఆశీర్వాదములు, ఉదయకాల ఆశీర్వాదముల షీట్స్ ఫ్రేము చేయించి అందరికీ పరిచయం చేస్తానని చెప్పాను. అమ్మగారు ప్రార్థించి నూతన వస్త్రాలు, క్యాలెండరు ఇచ్చి ఆర్థిక తోడ్పాటు ఇచ్చి ఆశీర్వదించారు. 31.01.2016న ఫ్రేమ్‌గా తయారైన పిల్లలు ఆశీర్వాదములు, ఉదయకాల ఆశీర్వాదములను ప్రార్థించి విడుదల చేశారు. వారంరోజుల్లో ఎన్నో అమ్ముడుపోయాయి. తెలిసిన వాళ్లు ఒక్కొక్కటి ఏబది చొప్పున ఆర్డరు ఇచ్చారు. ఏభై ఫ్రేములు 5.2.2016 శుక్రవారం గుంటూరులోని లాం గ్రామంకి తీసికెళ్తే వాళ్లు కొనుక్కున్నారు. దేవుడు ఆశగల ప్రాణమును తృప్తిపరుస్తాడు. నా పనులు, వ్యాపారం చక్కగా జరుగుతున్నాయి. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**11. రాజేశ్వరి, కవాడిగూడ:** మేము 2013వ సంవత్సరంలో హైదరాబాద్‌కి వచ్చాము. మా పెద్దబాబుకి ఎ.డి.హెచ్.డి. అనే అనారోగ్య సమస్య ఉంది. అతన్ని చాలా హాస్పిటల్స్‌లో చూపించాము. ఒక్క విడత నాలుగు వేల రూపాయలు ఖర్చవుతుంది. అతనికి మంచి చికిత్స మంచి విద్య అందించాలనుకున్నాము. ఒక మానసిక వికలాంగుల పాఠశాలలో చేర్పించాము.

2014లో ఒక సహోదరి - నీ కుమారుడు ఆశీర్వదింపబడే చోటికి తీసికెళ్తానని యు.పి.ఎఫ్.లో జరిగే నలభై రోజుల సిలువ ధ్యానాలకి తెచ్చింది. అమ్మగారు ప్రార్థనచేసి బాబుకి బాగవుతుందని చెప్పారు. నేను బి.టెక్ చేసి ఖాళీగా ఉన్నాను. బాబు అందరి విద్యార్థుల్లా సాధారణ పాఠశాలలో చదవాలి అనుకున్నాను. అద్భుతరీతిగా దేవుని కృపనుబట్టి ఓ పాఠశాలలో అతన్ని చేర్చాము. ఆ పాఠశాల ప్రక్కనే థెరపీ సెంటర్‌కూడా ఉంది. నేను ఉద్యోగ ప్రయత్నం చేస్తే హైస్కూలు విద్యార్థులకు లెక్కలు చెప్పే హెచ్.ఓ.డి. ఉద్యోగం వచ్చింది. కాని కారణం లేకుండా ఆరు నెలల్లోనే ఉద్యోగంనుండి తొలగించారు. నేను ఓ మంగళవారం అమ్మగారి దగ్గరకి వచ్చాను. అమ్మగారు ప్రార్థించి దేవుడు ఇంతకన్నా మంచి ఉద్యోగం ఇస్తాడని చెప్పారు.

నా స్నేహితురాలు నారాయణ స్కూల్లో ప్రయత్నించమంటే అలాగే చేశాను. వారు ఎన్నో పరీక్షలు పెట్టారు. దేవుడు అన్నింట్లో విజయమనుగ్రహించాడు. పాఠశాల యాజమాన్యంవారు మేము హెచ్.ఓ.డి.గా కాక అసోసియేట్‌గా ఉద్యోగమిస్తాము చేస్తారా అని అన్నారు. నేను సరేనని ఒప్పుకున్నాను. ఎందుకంటే బాబుకి ప్రతినెలా రూ.పదివేల వరకు ఖర్చవుతుంది.

దేవుని కృపనుబట్టి తదుపరి సంవత్సరం నన్ను హెచ్.ఓ.డి.ని చేశారు. దేవుడు మంచి ప్రిన్సిపల్‌ను అనుగ్రహించాడు. ఒకసారి లిఫ్ట్‌లో వెళ్తుంటే మా బాబు లిఫ్ట్ బెల్ట్ పట్టుకున్నాడు. ఆ సమయంలో చేయి విరగడమో లేదా ఇంకేదైనా ప్రమాదమో జరగాలి. కాని దేవుడు ఏ కీడు జరగకుండా కాపాడాడు. అన్నింట్లో దేవుడు మాకు సహాయం చేస్తున్నారు. దేవునికి స్తోత్రములు! అమ్మగారికి వందనములు!

**12. శిరోమణి, మౌలాలి:** నా గర్భసంచికి పుండు ఉంటే డాక్టర్లు చాలా భయపెట్టారు. ఆ సమస్యవల్ల నేను 2015 జూన్ నెలలో సంపూర్ణ రాత్రి ప్రార్థనకి రాలేకపోయాను. ఆ సంపూర్ణ రాత్రి ప్రార్థనలో పాల్గొన్న మా వాళ్లకి ఫోనుచేసి అమ్మగారు చేస్తున్న ప్రార్థనతో ఏకీభవించాను. తర్వాత అమ్మగారు ఫోనులో ప్రార్థించారు. ఆ ప్రార్థనవలన నాకు సంపూర్ణ స్వస్థత కలిగింది. నేను సంపూర్ణ రాత్రి ప్రార్థనలవలన ఎంతో బలపడ్డాను. అందరి మేలుకొరకు అమ్మగారు ఏర్పాటు చేసిన సంపూర్ణ రాత్రి ప్రార్థనలనుబట్టి దేవుని స్తుతిస్తూ అమ్మగారికి వందనములు తెలియజేస్తున్నాను.

**13. జయమ్మ, జెమినికాలనీ :** 2015, నవంబరు 16వ తేదీన మా బాబాయి కొడుకు వెళ్తున్న వాహనాన్ని బస్సు ఢీ కొడితే పెద్ద ప్రమాదం జరిగింది. దానిలో ప్రయాణిస్తున్న నలుగురికి బాగా గాయాలయ్యాయి. మా బాబాయి కొడుకు నడుము, భుజాలు మరియు తొడభాగాలకి శస్త్రచికిత్స చేశారు. యు.పి.ఎఫ్. సంఘములో అతనికొరకు భారంగా ప్రార్థించారు. తదుపరి చికిత్స చేసేటప్పుడు అతనిలో రక్తము తక్కువగా ఉందని తెలిసింది. అమ్మగారు మరియు సంఘ ప్రార్థనలవలన చికిత్స జయకరంగా జరిగింది. మరణము తప్పించిన దేవుని సోత్తములు.

మా కుమారుడు దినకరన్ చెన్నైలోని ఎల్ అండ్ టి కంపెనీలో పనిచేస్తున్నాడు. అక్కడ ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకి నగరమంతా మునిగిపోయి ఆఫీసులోనే చిక్కుబడిపోయాడు. ఆఫీసులోకి నడుములోతు నీళ్లు వచ్చాయట. విద్యుత్ సరఫరా లేదట. మేము చాలా భయపడ్డాము. అమ్మగారు, సంఘము అతని నిమిత్తం భారంగా ప్రార్థించారు. తర్వాత అతడు రూముకి వెళ్తే ఒనరు లేడంట. ఏ.టి.యం.లు పనిచేయటల్లేదట. ఓ కిరాణ షాపు అతని దగ్గర రూ. రెండు వేలు తీసికొని అష్టకష్టాలుపడి దేవుని కృప మరియు కాపుదలనుబట్టి క్షేమంగా హైదరాబాద్‌కి వచ్చేశాడు. అమ్మగారు తన సొంత పిల్లలవలే శ్రద్ధ తీసికొని మా కుమారునిగూర్చి ప్రార్థించారు. దేవునికి స్తోత్రములు! అమ్మగారికి నిండు వందనములు.

**14. థియోఫిల, విద్యానగర్:** నేను డిసెంబర్ 1999 నుండి యు.పి.ఎఫ్.కు వస్తున్నాను. యు.పి.ఎఫ్.ద్వారా ఆధ్యాత్మికంగా ఎంతో బలపడుచున్నాను. వ్యక్తిగతంగా కుటుంబంగా ఎన్నో మేలులు పొందాను. 11.04.2015న మా చిన్న పాప ఫ్రైజీ అర్పణ (5 సంవత్సరాలు)కు చికెన్‌పాక్స్ వచ్చింది. మొదట కొంచెముగా ఉండి తర్వాత నోట్లో, తలలో, చెవుల్లో, కనుగ్రుడ్డు, అరచేతులు, అరకాళ్లు శరీరమంతా విపరీతంగా వ్యాపించింది. అమ్మగారు స్వస్థత ప్రార్థన చేసి ధైర్యం చెప్పి ఆహారము గురించి అనేక జాగ్రత్తలు, హెచ్చరికలు సూచించారు. దేవుని కృప, దైవజనురాలి ప్రార్థనవలన బాయిల్స్ అన్నీ త్వరగా ఆరిపోయినవి. మరకలు కూడా పడకుండా ప్రభువు కృప చూపాడు. మొదట స్నానం చేయించాక బెడ్‌పై దుముకుతూ జారి క్రిందపడిపోతే తలకు ఎడమవైపున పెద్ద దెబ్బతగిలింది. కొంత సమయం నొప్పి కలుగుతుందని ఏడిస్తే హాస్పిటల్ తీసికెళ్లాము. డాక్టర్ టి.టి. ఇంజక్షన్ ఇచ్చి వామిటింగ్ అయితే తీసికొనిరా! తలకు గాయం అయ్యిందేమో చూడాలి అన్నారు. చాలా భయపడ్డాను. కాని దేవుడు మరల ఏ సమస్య రాకుండా, ఏ బలహీనత కలుగకుండా క్షేమస్థితిని ఇచ్చాడు. అద్భుత స్వస్థతనిచ్చిన దేవునికి స్తోత్రములు.

15.6.2015న నా భర్త నర్సింహ టూవీలర్‌పై ఉద్యోగానికి వెళ్తున్నప్పుడు భయంకరమైన రోడ్డు ప్రమాదం జరిగింది. బస్ అడ్డుగా వస్తుందని సడన్‌బ్రేక్ వేస్తే బండికొంచెం ఎగిరిందట. మరియు అక్కడ ఇసుక ఉన్నందున బండి స్కిడ్ అయి బండి ఒకచోట, ఇతను ఒకచోట (రాయి ప్రక్కగా) పడ్డాడు. ట్రాఫిక్ చాలా ఉంది. కాని దేవుడు అతన్ని అద్భుతముగా కాపాడాడు. తల, కణత,

మోకాళ్లు కొంచెం గీరుకుపోయినవి, ఎడమ మణికట్టుమీద బరువుపడి కొంచెం వాపు వచ్చింది గాని ఎముక విరుగకుండా, ఏ ప్రమాదం కలుగకుండా దేవుడతన్ని కాపాడాడు. ఆ రోజు నా భర్త అమ్మగారు ప్రార్థించి ఇచ్చిన వస్త్రాలు వేసికొని యున్నాడు. అమ్మగారి ప్రార్థన కంచెగా అతనికి ఉండెను. అతన్ని సజీవుల లెక్కలో ఉంచిన దేవునికి స్తోత్రములు.

2015 ఆగస్ట్ లో మా పెద్ద పాప గ్లోరీ అమూల్య (8 సంవత్సరాల)కు కడుపు నొప్పి వచ్చింది. 2,3 నెలలుగా తరచు కడుపునొప్పితో బాధపడింది. అమ్మగారికి చెబితే అమ్మగారు కడుపుపై చెయ్యిపెట్టి ప్రార్థించారు. డాక్టర్ దగ్గరికి తీసికెళ్తే బ్లడ్ టెస్ట్, యూరిన్ టెస్ట్ చేయించమన్నారు. మేము చేయించాము. రిపోర్ట్స్ నార్మల్‌గా వచ్చినవి. దేవుడు ఆమెను స్వస్థపరిచాడు. దేవునికి స్తోత్రములు.

దేవుని కృప, అమ్మగారు, సంఘము ప్రార్థనవలన 2012 నవంబర్ లో నాకు ఉస్మానియా యూనివర్సిటీలో ఎం.టెక్. రెగ్యులర్ సీటు లభించింది. అమ్మగారు, సంఘ ప్రార్థనలవలన మొదటి మరియు రెండవ సెమిస్టర్‌లలో 67 శాతం మార్కులు వచ్చినవి. మూడవ సెమిస్టర్‌లో 76 శాతం మార్కులు వచ్చినవి. అయితే ఎక్స్‌టర్నల్ వైవా కొంచెం ఆలస్యం అయ్యింది. అమ్మగారు, సంఘము ప్రార్థించారు. సెమినార్ విషయమై భయపడుతున్నప్పుడు అమ్మగారు నా నోటిపై చేయిపెట్టి విజయంకొరకు ప్రార్థించారు. దేవుడు సహాయం చేశాడు. 9.12.15న సెమినార్‌లో దేవుడు నాకు కృప చూపాడు. నా ప్రాజెక్టు సెమినార్‌కు 'గుడ్' అని టైటిల్ ఇచ్చారు. దేవునికి స్తోత్రములు. మాకొరకు భారంగా ప్రార్థించిన అమ్మగారికి వందనములు.

**15. జె. వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా:** నేను అమ్మగారి జీవపుమాటలు టి.వి. కార్యక్రమంద్వారా వాక్యము వింటూ దేవుని నమ్మి ఆత్మీయంగా బలపడుతున్నాను. నాకు సిగరెట్టు త్రాగడం, తంబాకు నమలడం అనే దురలవాట్లు ఉండేవి. నేను ఈ దురలవాట్లు మాని మంచి వ్యక్తిగా మారతానో లేదో అనే వేదన నాలో ఉండేది. ప్రతిరోజు అమ్మగారు చెప్పే వాక్యము వినడం వల్ల దురలవాట్లనుండి విడిపింపబడ్డాను. దేవున్ని నా హృదయంలోకి చేర్చుకుంటేనే నేను ఈ దురలవాట్లు మానగలిగాను. ఇప్పుడు వాటి ఊసువస్తే నా మీద నాకే అసహ్యం వేస్తుంది. ఇక నేనెప్పటికీ చెడు అలవాట్లకు లోనుకానని నా దేహం దేవునికే అంకితం అని తీర్మానించుకున్నాను. దేవునికి స్తోత్రం. అమ్మగారికి వందనాలు.

**16. రోస్, రాంనగర్:** దేవుని దయవలన యు.పి.ఎఫ్. సంఘముద్వారా కుటుంబముగా దేవునిలో ఎదుగుతున్నాము. నేను యుపిఎఫ్ సంఘానికి క్రొత్త అయినా అమ్మగారు నా పేరు గుర్తుపెట్టుకొని ప్రార్థిస్తారు. నా కళ్లకి మసకవచ్చింది. చిన్న చిన్న అక్షరాలున్న బైబిలు చదవలేకపోతున్నాను. అమ్మగారు ప్రతి ఆదివారం ఆదేశములు, దైవిక స్వస్థత అనే పుస్తకాలు చదవండి అంటూ తరచుగా చెపుతుంటే దైవిక స్వస్థత అనే పుస్తకం చదవటం ప్రారంభించాను కాని అక్షరాలు సరిగా కనిపించడం లేదు. ఎలాగైనా సరే రెండుసార్లు ఈ పుస్తకం చదువుతాను దేవుడు నాకు స్వస్థత ఇస్తాడు అని విశ్వసించాను. అలా రెండుసార్లు చదివాను. ఇప్పుడు చిన్న అక్షరాల బైబిలు కూడా చదువుతున్నాను.

నేను సూదిలో దారము ఎక్కించాలంటే ఇంట్లోవారి సహాయం తీసికొనేదాన్ని. ఇప్పుడు ఎవరి సహాయం లేకుండా నేనే స్వయంగా ఎక్కించగలుగుతున్నాను. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.

**17. లావణ్య:** మాకు సంతానం లేనప్పుడు గంగపుత్ర కాలనీలోని జి.యన్. గార్డెన్‌లో జరుగుతున్న యు.పి.ఎఫ్. ఆరాధన కార్యక్రమంలో పాల్గొని అమ్మగారితో ప్రార్థన చేయించుకున్నాము. దేవుడు మమ్మును కరుణించి గర్భము తెరచి సంతానము అనుగ్రహించాడు. సుఖ ప్రసవంద్వారా కుమారుని దయచేసిన దేవునికి స్తోత్రములు. మా కొరకు ప్రార్థన చేసిన అమ్మగారికి వందనములు.

**18. ధనలక్ష్మి, రాంనగర్:** నాకు వివాహమై తొమ్మిది సంవత్సరలైంది. మా నాన్నకు ఆపరేషన్ అవుతున్నప్పుడు ప్రార్థన చేసికోవటానికి యు.పి.ఎఫ్. సంఘానికి వచ్చాను. మందిరములో ప్రార్థన విన్నపం ఇచ్చాను. ఆపరేషన్ జయకరంగా జరిగి ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నాడు. నాకు సంతానం లేదు. తల్లిని కావాలనే కోరిక ఉంది. నేను చిన్నప్పటినుండి యేసుప్రభువును నమ్ముతాను. నేను సంతాన విషయమై ఎంతో దిగులుగా ఉండేదాన్ని. నేను సంతానంకొరకు అనేక ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నా ఫలితం లేదు. పట్టుదలతో దేవున్ని అడిగితే ఎప్పుడో సంతాన్ని ఇచ్చేవాడు. చివరికి దేవునిపై భారం వేసి 2014లో యు.పి.ఎఫ్.కి వచ్చి ప్రార్థన చేసికున్నాను. అమ్మగారు నా కడుపుపై చెయ్యి పెట్టి ప్రార్థించారు. తర్వాత నేను గర్భిణిని అని నిర్ధారణ అయ్యింది.

నాకు పి.హెచ్.డి. ఎంట్రెన్స్‌లో ప్రథమస్థానం వచ్చింది. దాని ఇంటర్వ్యూకై విశాఖపట్నం వెళ్లాల్సివచ్చి మందిరానికి వస్తే **"పగలు ఎండదెబ్బయైనను నీకు తగులదు రాత్రి వెన్నెల దెబ్బయైనను నీకు తగులదు"** - కీర్తనలు 121:6 అనే వాగ్దానం వచ్చింది. ఇంటర్వ్యూకి హాజరై వచ్చాను. నాకు సీటు వచ్చింది. ఆ తర్వాత డాక్టర్లు నన్ను పూర్తిగా విశ్రాంతి తీసికోమన్నారు. గతుకుల్లో ప్రయాణించవద్దు. ఐదునెలలు వచ్చేవరకు ఎవరికీ చెప్పవద్దన్నారు. మౌలాలినుండి చర్చికి వచ్చేదాన్ని. నేను లెక్చరర్‌ని, డాక్టర్స్ ఉద్యోగం మానివెయ్యమన్నారు. నేను ఉద్యోగం మానేశాను. నాకు నాలుగైదు నెలల జీతం రావాలి. నేను భారంగా వచ్చి చర్చిలో కూర్చొని ప్రార్థన చేసికుంటున్నాను. అప్పుడు ఒక వృద్ధురాలు పెట్టెలోనుండి వాగ్దానం తీసికెళ్తుంటే ఒక వాగ్దనం నాపై పడింది. దానిలో **'నిశ్చయముగా నీవు నీ చేతుల కష్టార్జితము ననుభవించెదవు.'** - కీర్తనలు 128:2 అని ఉంది. ఆ తర్వాత నాకు నాలుగు నెలల జీతం వచ్చింది. నాకు ఆడపిల్లలంటే ఇష్టం. పాప పుడుతుందా? బాబు పుడతాడా? అని ప్రార్థించాను. నాకు సంతానం ఆలస్యమైంది కనుక నేను పిల్లలు ఆశీర్వాదాలు చదువుతున్నాను. దానిలో పిల్లలు ఒలీవమొక్కలు, ఇసుక రేణువులు, బలవంతుని చేతిలో బాణములు ఇలా... బహువచనాలున్నాయి. ఇంకొకర్ని కనాలంటే వయసైపోతుంది అనుకునేదాన్ని. మూడోనెలలో స్కానింగ్ తీస్తే నా గర్భంలో కవల పిల్లలున్నట్లు తెలిసింది.

నేను ఊరికి వెళ్లాక మధ్యాహ్నం రెండు గంటలకి టి.వి.లో అమ్మగారి వాక్యం పెట్టి మా అమ్మని కూర్చోబెట్టాను. అలా అమ్మగారి వాక్యానికి మా అమ్మ ఆకర్షితురాలైంది. ఇంతకు మునుపు క్రైస్తవ్యం అంటే ఇష్టపడేది కాదు. ఇంట్లో చిన్న చిన్న సమస్యలుంటే అమ్మగారి వ్యాక్యంలో జవాబు వచ్చేది. నేనెప్పుడైనా మర్చిపోతే ఈ రోజు టి.వి.లో అమ్మగారి వాక్యం పెట్టలేదని గుర్తుచేసేది. దేవుడు నన్ను నవమాసాలు కాపాడి ఆరోగ్యకరమైన అందమైన ఇద్దరు కుమార్తెలను అనుగ్రహించాడు.

మేము మా భార్యా భర్తల సమస్యలు, పిల్లల భవిష్యత్తు ఇలా దేని గురించి మాట్లాడుకున్నా ఆ విషయాలే అమ్మగారు టి.వి.లో చెప్పేవారు. అలా మా అమ్మ దేవుని నమ్మడం మొదలుపెట్టారు. దేవునికి స్తోత్రములు. అమ్మగారికి వందనములు.


**"నా నామమున మీరు నన్నేమి అడిగినను నేను చేతును."** - యోహాను 14:14

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF) నిర్వహించు**

# సంపూర్ణ రాత్రి ప్రార్థన

**అందరికీ ఆహ్వానము**

**తేది : 27 ఏప్రిల్ 2016 (బుధవారం)**

**సమయము : రా॥ 9 గం॥ల నుండి ఉ॥ 5 గం॥ల వరకు**

**స్థలము : సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, క్లాక్ టవర్ దగ్గర, సికింద్రాబాద్.**

## యు.పి.ఎఫ్. ఇతర సేవా కార్యక్రమాలు

- ప్రతి ఆదివారము **"ప్రభాత ఆరాధన"** ఉదయము 6.00గం॥ల నుండి 9.00గం॥ల వరకు.
  స్థలము : యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో
- ప్రతి ఆదివారము **"ఇంగ్లీషు ఆరాధన"** సాయంత్రం 4.00గం॥ల నుండి 6 గం॥ల వరకు మరియు **"తెలుగు ఆరాధన"** సాయంత్రం 6.00గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు.
  స్థలము : ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్, జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్, హైదరాబాద్ - 500 044.
- ప్రతి ఆదివారము **"సండే స్కూల్"** ఉ॥ 7.00గం॥ల నుండి 9.00గం॥ల వరకు. (స్థలము : యు.పి.ఎఫ్. విలాసములో)
- ప్రతి రోజు **"ఉదయకాల ప్రార్థన"** ఉ॥ 4 గం॥ల నుండి 7 గం॥ల వరకు
- ప్రతి సోమవారము **"మెన్స్ ప్రేయర్ ఫెలోషిప్"** సాయంత్రం 6.00 గం॥ల నుండి 9.00 గం॥ల వరకు.
- ప్రతి సోమవారము **"తల్లుల ప్రార్థన సహవాసము"** సా॥ 6 గం.ల నుండి రా॥ 8.30 ని.ల వరకు.
- ప్రతి మంగళవారము **"దేవుని వెయ్యి నామములు"** ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1.00 గంట వరకు.
- ప్రతి మంగళవారము **"యౌవన స్త్రీల సహవాసము"** (YWF) సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు.
- ప్రతి బుధవారము **"బైబిల్ కాలేజి తరగతులు"** సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 9.00 గం॥ల వరకు.
- ప్రతి గురువారము **"ప్రకటన గ్రంథ వ్యాఖ్యానము"** సాయంత్రం 6.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల వరకు.
- ప్రతి శుక్రవారము **"ఉపవాస ప్రార్థన"** ఉ॥ 4 గం॥ల నుండి ఉ॥ 7 గం॥ వరకు మరియు ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 1 గం॥ వరకు మరియు సా॥ 5.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు. **రోగుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయబడును.**
- ప్రతి శనివారము **"వృద్ధుల సహవాసము"** మ॥ 2.00 గం॥ల నుండి సాయంత్రం 5.00 గం॥ల వరకు. **"యౌవన పురుషుల సహవాసము"** సా॥ 6.00 గం॥ల నుండి రాత్రి 8.30 ని॥ల వరకు.
- ప్రతి నెల మొదటి శనివారము **"సేవకురాండ్ర సదస్సు"** ఉ॥ 10.00 గం॥ల నుండి మ॥ 2.00 గం॥ల వరకు.**యు.పి.ఎఫ్. రాంనగర్‌లో**
- ప్రతి నెల రెండవ శనివారము **"ప్రత్యేక ఉపవాస ప్రార్థన"** ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు
  స్థలము:యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో.
- ప్రతి నెల ఆఖరి బుధవారము **"సంపూర్ణ రాత్రి ప్రార్థన"** రాత్రి 9.00 గం॥ల నుండి ఉ॥ 5.00 గం॥ల వరకు
  **స్థలము: సెంటినరి బాప్టిస్ట్ చర్చ్, సికింద్రాబాద్.**
- అవసరతల చొప్పున గృహ కూడికలు, గృహ సందర్శనములు, రోగులకొరకు ప్రార్థనలు జరుపబడును.

## పుస్తకములు & సి.డి. పరిచర్య

జాయ్ చెరియన్ గారు ప్రసంగించిన ప్రసంగములు సి.డి. రూపములో మీకు అందుబాటులో ఉన్నవి. యు.పి.ఎఫ్. ఆఫీసులో మీకు లభ్యమగును.

పోస్టుద్వారా పుస్తకములు కావలసినవారు పుస్తకాల వెలతోపాటు పోస్టల్ ఛార్జి అధనంగా యం.ఓ. ద్వారా పంపగలరు.

| | |
|---|---|
| **దేవుని వెయ్యి ఆదేశములు (1-300) (సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **మీ హృదయము కలవరపడనియ్యకుడి (వి.సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **నా ప్రాణ ప్రియుడు (వి.సి.డి. & సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **నూతన సంవత్సర తీర్మానములు (వి.సి.డి.)** | **వెల రూ. 30/-** |
| **క్రిస్మస్ వేడుకలు (డి.వి.డి.)** | **వెల రూ. 30/-** |
| **కాపరి లక్షణములు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **తల్లులకు హెచ్చరికలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **విశ్వాసి యాత్ర కీర్తనలు (MP3)** | **వెల రూ. 40/-** |
| **దేవుడు కోరునది (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ఆశీర్వాదమునకు రహస్యము విధేయత (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ప్రార్థన అవసరత దీవెన (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **దేవునికి ఇచ్చుటలో దీవెన (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **గుణవతియైన స్త్రీ (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **దేవుని వెయ్యి నామములు (MP3)** | **వెల రూ. 40/-** |
| **నిన్ను విడువను నిన్ను ఎడబాయను (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **నూతన సంవత్సరము - విద్దుబాటు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **జ్ఞానవంతురాలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **శుభకరమైన ఆనవాలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **విశ్వాసురాలైన తల్లి (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **సిలువ ధ్యాన కీర్తనలు (MP3)** | **వెల రూ. 40/-** |
| **దేవుని యొద్దనుండి ఒక మాట (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **నన్నాశ్రయించుడి, నన్నాశ్రయించినయెడల మీరు బ్రతుకుదురు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **సంఘ పరిచర్యలో స్త్రీలు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **మీరు లోకమునకు వెలుగైయున్నారు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **క్రొత్త మనస్సు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **క్రైస్తవ కుటుంబము (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **పరలోక రాజ్యముయొక్క తాళపుచెవులు (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **బలిపీఠంమీద నిత్యం అగ్ని మండుచుండవలెను... (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **స్త్రీలు - పరిశుద్ధత, పరిశుభ్రత (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **ప్రభువా! నాకు సహాయము చేయుము (వి.సి.డి.)** | **వెల రూ. 40/-** |
| **స్త్రీలు మౌనముగా ఉండవలెనా? 1 & 2 (వి.సి.డి.)** | **వెల రూ. 50/-** |
| **హృదయపరీక్ష (MP3)** | **వెల రూ. 60/-** |
| **సంగీతముతో కూడిన 1000 దేవుని నామములు (సి.డి.)** | **వెల రూ. 100/-** |
| **సంగీతముతో కూడిన 1000 దేవుని వాగ్దానములు (సి.డి.)** | **వెల రూ. 100/-** |

**ఈ క్రింది పుస్తకములు కావలసినవారు మా చిరునామాను సంప్రదించండి :**

| | |
|---|---|
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - I**<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - II**<br>101-200 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - III**<br>201-300 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - IV**<br>301-400 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - V**<br>401-500 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - VI**<br>501-600 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి నామములు" - Vol - VII**<br>601-700 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి వాగ్దానములు" - Vol - I**<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"దేవుని వెయ్యి ఆదేశములు" - Vol - I**<br>1-100 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 100/-** |
| **"హృదయ పరీక్ష"** 40 ప్రసంగాల పుస్తకము (తెలుగు) | **వెల రూ. 150/-** |
| **"అద్భుత కార్యములు" - Vol - I** | **వెల రూ. 100/-** |
| **"అద్భుత కార్యములు" - Vol - II** | **వెల రూ. 100/-** |
| **"విశ్వాసి యాత్ర కీర్తనలు"** (1000 పాటలు) | **వెల రూ. 120/-** |
| **"దైవిక స్వస్థత" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"నన్ను మలిచిన నా దేవుడు"**జాయ్ చెరియన్‌గారి అనుభవసాక్ష్యము(తెలుగు) | **వెల రూ.10/-** |
| **"పక్షిరాజు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"రహస్య పాపములు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"వెయ్యి నామములు" పుస్తకము** (ఇంగ్లీషు, తెలుగు&హింది) | **వెల రూ. 10/-** |
| **"అమ్మ మాటలు" పుస్తకము** (తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"మండుచున్న కాగడ" పుస్తకము** (దేవుని పరిచర్యలో స్త్రీలు)(తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"వెయ్యి వాగ్దానములు" పుస్తకము** (ఇంగ్లీషు మరియు తెలుగు) | **వెల రూ. 10/-** |
| **"వెయ్యి ఆదేశములు" పుస్తకము** (ఇంగ్లీషు మరియు తెలుగు) | **వెల రూ. 10/-** |

**"అమూల్యమైన రక్తముచేత, అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తు రక్తముచేత, విమోచింపబడితిరి." - 1 పేతురు 1:19**

RNI. No. APTEL 2007/24270



**మీకు మీ సెల్‌లో ప్రతి రోజు దేవుని వాక్యము కావలెనా?**

ప్రతి రోజు దేవుని వాగ్దానము SMS మీ సెల్‌ఫోన్‌లో పొందాలంటే ఈ ఫారమ్ పూర్తి చేసి ఈ దిగువ నున్న అడ్రస్ కు పంపండి. ఒక్క ఫారమ్ ఒక్క నెంబర్‌కే పరిమితం.

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్**

**UNITED PEOPLE'S FELLOWSHIP (UPF)**

# 1-9-52/E/3, Ramnagar, Hyderabad - 500 020. Phone : **27624030/1**

Name / పేరు: ____________________

Address
చిరునామా : ____________________

____________________

____________________ PIN : ______

Your Church Name
మీ సంఘము పేరు : ____________________

Mobile Number for SMS subscription / SMS సభ్యత్వం కొరకు సెల్ నంబర్

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | | | |

...............................................

Date : Signature

ప్రార్థించండి! **ప్రకటన** పాల్గొనండి!

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**

**1-9-52/E/3, రాంనగర్, హైదరాబాద్-20.**

**Ph : 040-27624030, 27624031**

**ప్రతి ఆదివారము**

## ఉదయకాల ఆరాధన

**ఉ॥ 6 గం॥ల నుండి ఉ॥ 9 గం॥ల వరకు**

స్థలము : యు.పి.ఎఫ్., రాంనగర్ విలాసములో

మరియు

## సాయంకాల ఆరాధన

**సా॥ 4 గం॥ల నుండి రాత్రి గం॥ 8.30 ని॥ల వరకు**

స్థలము : ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్,
జామై ఉస్మానియా రైల్వే స్టేషన్ ఎదురుగా, అడిక్‌మెట్,
హైదరాబాద్ - 500 044. తెలంగాణ.

**అందరికీ ఆహ్వానము** - జాయ్ చెరియన్

**యు.పి.ఎఫ్. ఆధ్యాత్మిక టి.వి. కార్యక్రమము**

# "జీవపు మాటలు"

**ఆరాధన** ఛానెల్‌లో
ప్రతి రోజు మ॥ 2.00 గం॥లకు

**రక్షణ** ఛానెల్‌లో
ప్రతి రోజు ఉ॥ 6.00 గం॥లకు

**మెట్రో** ఛానెల్‌లో (హాత్‌వే నెం. 19)
ప్రతి రోజు రాత్రి 8.00 గం॥లకు మరియు
ప్రతి సోమవారము ఉ॥ 7.00 గం॥లకు

**కల్వరి** ఛానెల్‌లో
ప్రతి రోజు ఉ॥ 5.30 గం॥లకు మరియు ఉ॥ 10.00 గం॥లకు

**శుభవార్త** ఛానెల్‌లో
ప్రతి శుక్రవారము మ॥ 2.30 ని॥లకు

**గాస్పెల్** ఛానెల్‌లో
ప్రతి రోజు ఉ॥ 10.30 ని॥లకు మరియు రా॥ 7.00 గం॥లకు

**సి.టి.ఎన్.** ఛానెల్‌లో
ప్రతి రోజు ఉ॥ 6.30 ని॥లకు

జాయ్ చెరియన్ గారు దైవ వర్తమానమును అందించెదరు. వీక్షించి, దైవాశీర్వాదము పొందండి. ఈ కార్యక్రమము కొనసాగించుటకు ప్రార్థించండి, సహకరించండి.

ప్రభు సేవలో
– జాయ్ చెరియన్

మా చిరునామా :

**యునైటెడ్ పీపుల్స్ ఫెలోషిప్ (UPF)**

# 1-9-52/E/3, రాంనగర్ ఈ-సేవ కు
ఎదురుగా ఉన్న గౌతమ్ హైస్కూల్ వీధి,
మూడవ కుడి మలుపు, రాంనగర్, హైదరాబాద్-20.
ఫోన్ : 040-27624030, 27624031

***VISIT US AT :***
***Email : joycherian@hotmail.com,***
**www. unitedpeoplesfellowship.org**

ఆడియో ద్వారా ప్రసంగాలు వినాలన్నా, దేవుని వెయ్యినామముల ప్రసంగములు మీరు ఇంగ్లీషు భాషలో చదువవలెనన్నా, మా వెబ్‌సైట్‌ను దర్శించండి

**www.unitedpeoplesfellowship.org**

**Owned, Edited, Printed & Published by : JOY CHERIAN, United People's Fellowship,**
**# 1-9-52/E/3, Opp. Ramnagar e-seva Gowtham High School Lane, Third Right Turn,**
**Ramnagar, Hyderabad - 500 020, (T.S.), INDIA. Ph : 040-27624030, 27624031**
Printed at : Sandhya Printing Works, # 1-7-1002/7/4/8, Ramnagar 'X' Road, Hyderabad - 500 020. Ph : 27619862

This document was created with Win2PDF available at http://www.win2pdf.com.
The unregistered version of Win2PDF is for evaluation or non-commercial use only.
This page will not be added after purchasing Win2PDF.